WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టె ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036, 9949329705

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 216 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | గురువారం 31 జూలై 2025 | వెల : 2-00



## వామ్మో.. ఇది విధ్వంసమే

- ట్రంప్ టారిఫ్‌పై శశిథరూర్
- ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని చాలా సీరియస్‌గా పరిగణించాల్సి ఉంది
- అది అమెరికాతో ఉన్న భారత వాణిజ్య ఒప్పందాన్ని విధ్వంసం, విచ్ఛిన్నం చేసే అవకాశం
- 25 శాతం భారత గూడ్స్‌పై విధిస్తూ తీసుకున్న నిర్ణయం మనల్ని ప్రమాదంలోకి నెట్టే అవకాశం



## భారత్-రష్యా బంధం.. 'ఐ డోంట్ కేర్'

- ట్రంప్ కీలక వ్యాఖ్యలు
- రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తనకు సంబంధం లేదు
- వారి ఆర్థికవ్యవస్థను మరింత పతనం చేసుకుంటున్నాయి
- న్యూఢిల్లీతో చాలా తక్కువ వ్యాపారం చేస్తున్నాం
- ఎందుకంటే భారత్ అత్యధికంగా సుంకాలు విధిస్తుంది

## రేపే అన్నదాత సుఖీభవ జమ

- 46,85,838 రైతు కుటుంబాలకు లబ్ధి
- తొలి విడత 5 వేలు..
- పీఎం కిసాన్‌తో కలిపి మొత్తం జమ 7 వేలు
- ప్రకాశం జిల్లా వీరాయపాలెంలో ప్రారంభం
- సందేహాల నివృత్తికి 155251 నంబరు
- సాగునీరు, ఎరువుల కొరత రానీయొద్దు
- రైతులకు సాయం భారం కాదు.. బాధ్యత
- ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నాం
- చేసిన మంచిని ప్రజలకు చెప్పాలి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం



స్వర్ణసాగరం అమరావతి

'సూపర్ సిక్స్' హామీల అమలులో భాగంగా 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని శనివారం (2వ తేదీ) నుంచి అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ప్రకాశం జిల్లా దర్శి మండలం వీరాయపాలెంలో ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 రైతు కుటుంబాలు లబ్ధి పొందుతాయని చెప్పారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5 వేల చొప్పున మొత్తం రూ.2,342.92 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామన్నారు. కేంద్ర వాటాతో కలిపి మొత్తం రూ.7వేలు అందిస్తామన్నారు. - మిగతా3లో

## జాతీయ సహకార అభివృద్ధి సంస్థకు రూ.2వేల కోట్ల గ్రాంట్

- ఆమోదం తెలిపిన కేంద్రం
- పలు ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోద ముద్ర
- నాలుగు సంవత్సరాల కాలంలో ఎన్‌సీడీసీ రూ.20వేల కోట్లు సేకరిస్తుంది
- నిధులను కొత్త ప్రాజెక్టులు, పాంట్ల విస్తరణ, సహకార సంస్థలకు రుణాలు ఇవ్వడం, మూలధన అవసరాలను తీర్చేందుకు రుణాలు



## సింగపూర్ పర్యటనతో 45వేల కోట్ల పెట్టుబడులు



- తాము ఎంవోయూలు చేయట్లేదు, నేరుగా కార్యరూపంలోకి తెస్తున్నాం
- దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్, డేటా సెంటర్‌లు ఏపీలో ఏర్పాటు
- "2019-24 మధ్య ఏపీ బ్రాండ్‌ను జగన్ నాశనం చేశారు
- అమరావతిని సంయుక్తంగా అభివృద్ధి చేద్దామని సింగపూర్ కోరింది.
- పెట్టుబడులు రాకుండా ఈ-మెయిల్ పంపించారు

స్వర్ణసాగరం అమరావతి

సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన విజయవంతమైందని, ఐదేళ్లలో రూ.45 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. గురువారం సచివాలయంలో మీడియాతో మంత్రి మాట్లాడారు. తాము ఎంవోయూలు చేయట్లేదని, నేరుగా కార్యరూపంలోకి తెస్తున్నామని చెప్పారు. పెట్టుబడులు పెట్టాలని జూమ్‌కాల్ ద్వారా ఆర్సెల్లార్ మిత్తల్‌ను ఆహ్వానించినట్లు తెలిపారు. దేశంలోనే - మిగతా3లో



## భారత ఆర్థిక వ్యవస్థ క్షీణించింది

- మోదీ, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ తెలుసు..
- ఐదు భారతీయ జెట్ విమానాలు కూలిపోయాయి
- ట్రంప్ తాజాగా సుంకాలు విధిస్తామని చెబుతున్నారు
- అయినా ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు సమాధానం చెప్పలేకపోతున్నారు
- రాహుల్ గాంధీ విమర్శలు..!

## కక్షతోనే తప్పుడు కేసులు

- రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఇవాళ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు కనిపిస్తున్నాయి
- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- తన పార్టీ వాళ్లను పరామర్శించడానికి వస్తే తప్పేంటి
- పర్యటన కోసం ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉంది



స్వర్ణసాగరం నెల్లూరు

రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు తలపిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మా పార్టీ వాళ్లను పరామర్శించడానికి వస్తే తప్పేంటి?.. పర్యటన నేపథ్యంలో ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందని అన్నారాయన. గురువారం నెల్లూరు పర్యటనలో భాగంగా.. అక్రమ కేసుల్లో జైల్లో ఉన్న మాజీ మంత్రి కాకాణితో ములాఖత్ అయ్యారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి మీడియాతో వైఎస్ జగన్ మాట్లాడారు. మా పార్టీ శ్రేణులు, అభిమానులు రాకుండా రోడ్లను తవ్విన అధ్వాన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రతిపక్ష నేతను చూసి చంద్రబాబు ఇంతలా ఎందుకు - మిగతా3లో




# దేశ ప్రయోజనాలే ముఖ్యం



**న్యూఢిల్లీ:** దేశ ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోనున్నట్లు వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ఆగస్టు 1 నుంచి భారత వస్తువులపై 25శాతం టారిఫ్ విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై.. లోక్‌సభలో పీయూష్ గోయల్ మాట్లాడారు. ఈ టారిఫ్ ప్రభావాలను ప్రభుత్వం అధ్యయనం చేస్తోందన్నారు. "భారత ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం" అని స్పష్టం చేశారు. గత కొన్ని నెలలుగా భారత్-అమెరికా రెండు దేశాలు సమతుల్య, పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుపుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం రైతులు, చిన్న వ్యాపారులు, ఎంఎంఈలు వంటి వర్గాల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా భావిస్తోందని గోయల్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై అనూహ్యంగా భారీ టారిఫ్ బాంబు విసిరారు. భారత దిగుమతులపై ఏకంగా 25 శాతం సుంకాలు బాదారు. అంతేగాక వీటికి అదనంగా రష్యాతో వర్తకం చేస్తున్నందుకు భారత్‌పై ప్రత్యేకంగా జరిమానా కూడా విధించనున్నట్టు పేర్కొన్నారు. ఆ మొత్తం ఎంతన్నది పేర్కొనలేదు. ఈ నిర్ణయాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు. తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ట్రూత్ సోషల్'లో బుధవారం ఈ మేరకు ఆయన పలు పోస్టులు పెట్టారు. అమెరికాతో భారత వర్తక విధానాలు, నిబంధనలను అత్యంత దారుణమైనవిగా అభివర్ణించారు. "భారత్ మా మిత్ర దేశమే. కానీ వర్తక, వాణిజ్య సంబంధాల విషయంలో ఆ దేశంతో అంతా సజావుగా లేదు. అమెరికాపై ప్రపంచంలోనే అత్యధిక టారిఫ్‌లు వసూలు చేస్తున్న దేశాల్లో భారత్ ఒకటి. అందుకే ఆ దేశంతో మేం భారీ స్థాయిలో వ్యాపారం చేయడం లేదు"అని రాసుకొచ్చారు. భారత్‌తో అమెరికాకు భారీ వర్తక లోటు ఉందని గుర్తు చేశారు. రష్యా నుంచి భారీగా చమురు, ఆయుధాలు కొనుగోలు చేస్తున్నందుకే అదనంగా జరిమానా విధిస్తున్నట్టు స్పష్టం చేశారు. "ఉక్రెయిన్‌లో జనహననం ఆగాలని ప్రపంచమంతా ఆకాంక్షిస్తోంది. ఇలాంటి సమయంలో అందుకు పాల్పడుతున్న రష్యాతో భారత్ భారీ వాణిజ్య సంబంధాలు నెరుపుతోంది"అంటూ ఆక్షేపించారు.

# జాతీయ సహకార అభివృద్ధి సంస్థకు రూ.2వేల కోట్ల గ్రాంట్..



రూ.2వేల కోట్ల వ్యయంతో జాతీయ సహకార అభివృద్ధి సంస్థకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన గురువారం కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోద ముద్రవేసింది. కేబినెట్ సమావేశం అనంతరం కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వివరాలు వెల్లడించారు. 2025-26 నుంచి 2028-29 వరకు నాలుగేళ్ల కాలానికి పథకం కోసం రూ.2వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. నాలుగు సంవత్సరాల కాలంలో ఎన్‌సీడీసీ రూ.20వేల కోట్లు సేకరిస్తుందని.. ఈ నిధులను కొత్త ప్రాజెక్టులు, పాంట్ల విస్తరణ, సహకార సంస్థలకు రుణాలు ఇవ్వడం, మూలధన అవసరాలను తీర్చేందుకు రుణాలు అందించేందుకు వినియోగిస్తుందని తెలిపారు. దీంతో 13,288 సహకార సంఘాల్లోని 2.9 కోట్ల మంది సభ్యులకు ప్రయోజనం చేకూరుస్తుందని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా పాడి పరిశ్రమ, పశువులు, మత్స్య సంపద, చక్కెర, వస్త్రాలు, ఆహార ప్రాసెసింగ్, గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజ్ వంటి వివిధ రంగాలలో కార్మికులతో పాటు మహిళల నేతృత్వంలో సహకార సంస్థలు నడుస్తున్నాయి. ఈ సందర్భంగా ఇటార్సి-నాగ్‌పూర్ నాల్గో రైల్వేలైన్‌పై ఆయన అప్‌డేట్ ఇచ్చారు. మోదీ ప్రభుత్వం ఇటార్సీ, నాగ్‌పూర్ మధ్య నాలుగో లైన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపిందన్నారు. ఢిల్లీ-చెన్నైతో పాటు ముంబయి-హౌరాను కలిపే కారిడార్‌లో నిర్మించనుండగా.. ఇది నాలుగు దిశలను కలిపే స్థానం అని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.

# భారత్-రష్యా బంధం.. 'ఐ డోంట్ కేర్'





**ఇంటర్నెట్‌డెస్క్:** భారత దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. రష్యా నుంచి భారీగా చమురు కొనుగోలు చేయడమే అందుకు కారణమని కూడా తెలిపారు. తాజాగా రష్యా, భారత్‌లను ఉద్దేశిస్తూ ఆయన మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ట్రూత్ సోషల్‌లో ఆయన ఓ పోస్టు పెట్టారు. రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తనకు సంబంధం లేదన్నారు. వారి ఆర్థికవ్యవస్థను మరింత పతనం చేసుకుంటున్నాయని వ్యాఖ్యానించారు. న్యూదిల్లీతో చాలా తక్కువ వ్యాపారం చేస్తున్నామన్నారు. ఎందుకంటే భారత్ అత్యధికంగా సుంకాలు విధిస్తుందని ఆరోపించారు. ఈసందర్భంగా రష్యా, యూఎస్‌లు కలిసి ఎలాంటి వ్యాపారం చేయట్లేదని ట్రంప్ స్పష్టంచేశారు. అనంతరం ఆ దేశ మాజీ అధ్యక్షుడు దిమిత్రి మద్వెదేవ్‌పై విరుచుకుపడ్డారు. తమతో వాషింగ్టన్ గేమ్ ఆడుతుందని, అది యుద్ధానికి దారితీయొచ్చని దిమిత్రి హెచ్చరించడంపై ట్రంప్ స్పందిస్తూ.. ఆయన ఇంకా అధ్యక్షుడిననే అనుకుంటున్నారని విమర్శించారు. ఆయన ప్రమాదకరంగా ప్రవర్తిస్తున్నారని హెచ్చరించారు. రష్యాతో వ్యాపారాన్ని కొనసాగిస్తే భారీగా సుంకాలు విధిస్తామని భారత్‌తో సహా పలు దేశాలను ఇటీవల పలుమార్లు అమెరికా హెచ్చరిస్తూ వచ్చింది. ఈక్రమంలో ఇదే కారణాన్ని చూపుతూ.. భారత దిగుమతులపై 25శాతం సుంకంతో పాటు, పెనాల్టీలు కూడా విధించారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో న్యూదిల్లీ ఒకటని ఆరోపించారు. ఆగస్టు 1 నుంచి ఈ నిర్ణయం అమలులోకి వస్తుందన్నారు. రష్యా నుంచి దిగుమతుల కారణంగా యూఎస్ పెనాల్టీలకు గురైన తొలి దేశం భారత్. ఈ సుంకాలపై భారత్ స్పందిస్తూ.. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

## అండమాన్ నికోబార్‌లో తొలిసారి 'ఈడీ' సోదాలు!

**ఇంటర్నెట్ డెస్క్:** ఓ మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అండమాన్ నికోబార్ దీవుల్లో సోదాలు నిర్వహించారు. ఈ దీవుల్లో ఈడీ తనిఖీలు చేపట్టడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఓ సహకార బ్యాంకు రుణాల వ్యవహారంలో అవకతవకలకు పాల్పడినట్లు స్థానిక కాంగ్రెస్ మాజీ ఎంపీ కుల్దీప్‌రాయ్ శర్మ తదితరులపై ఆరోపణలు ఉన్నాయి. దీనికి సంబంధించిన మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా ఈడీ అధికారులు పోర్ట్ బ్లెయిర్ పరిసరాల్లోని తొమ్మిది ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. కోల్‌కతాలోనూ తనిఖీలు కొనసాగాయి.

**కేసు నేపథ్యమిది..**

అండమాన్ నికోబార్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంకు (ఏఎన్ఎస్‌సీబీ) ద్వారా రుణాలు, ఓవర్‌డ్రాఫ్ట్ మంజూరులో పెద్దఎత్తున అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. కొందరు 15 షెల్ సంస్థలు సృష్టించి.. బ్యాంకు నుంచి రూ.200 కోట్లకుపైగా రుణాలను మోసపూరితంగా తీసుకున్నారని అధికారులు వెల్లడించారు.

**ధర్మస్థల మిస్టరీ.. బయటపడిన అవశేషాలు**

ఈ రుణాల్లో చాలావరకు నగదు రూపంలో ఉపసంహరించుకుని.. గతంలో బ్యాంకు వైస్ ఛైర్మన్‌గా పనిచేసిన కుల్దీప్‌రాయ్ శర్మకు, ఇతరులకు ముట్టజెప్పినట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసిన పోలీసులు.. ఈ నెల 18న శర్మను అరెస్టు చేశారు. ఈ నెల 29న కోర్టు ఆయన్ను మూడు రోజుల పోలీసు కస్టడీకి పంపింది.

# తనకు తానే వాదించుకున్న మహిళకు జీవిత ఖైదు

భర్త హత్య కేసులో ప్రొఫెసర్‌కు జీవిత ఖైదు
తన కేసు తానే వాదించుకుని సంచలనమైన మమతా పాఠక్




ఛతర్‌పూర్: భర్త హత్య కేసులో కోర్టులో తానే వాదించుకుని సంచలనంగా మారిన మాజీ ప్రొఫెసర్ మమతా పాఠక్‌కు జీవిత ఖైదు పడింది. జిల్లా కోర్టు తీర్పును పునరుద్ఘాటించిన మధ్యప్రదేశ్ హైకోర్టు 97 పేజీల వివరణాత్మక తీర్పు ఇచ్చింది. రిటైర్డ్ ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ నీరజ్ పాఠక్ 2021లో తన సొంత ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మరణించారు. మొదట విద్యుత్ షాక్‌తో మరణించారని నమోదు చేసిన పోలీసులు.. పోస్ట్‌మార్టం ఫలితాలు, పరిశోధనల తరువాత అతని భార్య, మమతా పాఠక్‌పై హత్యా అభియోగం మోపారు. ఆమెను దోషిగా 2022లో కోర్టు తేల్చింది. జీవిత ఖైదు విధించింది. అయితే మానసిక వికలాంగుడైన బిడ్డను చూసుకోవడానికి ఆమెకు మధ్యంతర బెయిల్ మంజూరైంది. జిల్లా కోర్టు నిర్ణయానికి వ్యతిరేకంగా ఆమె మధ్యప్రదేశ్ హైకోర్టు జబల్పూర్ బెంచ్‌లో అప్పీల్ చేసుకుంది. కోర్టులో తన కేసు తానే వాదించింది. ఆ సందర్భంగా.. వేడి వల్ల కాలిన గాయాలు, విద్యుత్ షాక్‌తో కలిగిన గాయాలు ఒకేలా కనిపిస్తాయని, రసాయన విశ్లేషణ మాత్రమే వాటి తేడాను కనిపెట్టగలదని వాదించారు. ఆమె వాదన కోర్టును దిగ్భ్రాంతికి గురిచేసింది. 'ఆ విషయం చెప్పడానికి మీరు కెమిస్ట్రీ ప్రొఫెసరా?' అని న్యాయమూర్తి ప్రశ్నించగా.. ఆమె అవునని సమాధానం ఇచ్చారు. ఆమె తార్కిక విధానం, అత్యంత ఒత్తిడిలో కూడా ప్రశాంతంగా వాదించడం, హత్య కేసులో విచారణ ఎదుర్కొంటున్నప్పుడు కూడా ఆమె ధైర్యం కోల్పోకపోవడం వీడియో ఇంటర్నెట్‌లో సంచలనం సృష్టించింది. ఈ కేసును తీవ్రంగా పరిగణించిన కోర్టు మమతా పాఠక్‌కు న్యాయమైన విచారణ జరిగేలా చూసేందుకు సీనియర్ న్యాయవాది సురేంద్ర సింగ్‌ను అమికస్ క్యూరీగా నియమించింది. సుదీర్ఘ చర్చలు, సాక్ష్యాల తరువాత పరిస్థితులు ఆమె నేరం చేసినట్టు స్పష్టంగా ఉందని కోర్టు గమనించింది. సుప్రీంకోర్టు తీర్పులు, న్యాయపరమైన పూర్వాపరాలను ప్రస్తావించిన కోర్టు.. మమతా పాఠక్‌ను దోషిగా తేల్చిఇంది. జీవిత ఖైదు విధించింది.

## ఎన్డీఏ కూటమితో పన్నీరుసెల్వం బ్రేకప్



**చెన్నై:** తమిళనాడు మాజీ సీఎం, అన్నాడీఎంకే మాజీ కోఆర్డినేటర్ ఓ పన్నీరుసెల్వం ఎన్డీఏ కూటమితో ఉన్న అనుబంధాన్ని తెంచుకున్నారు. ఎన్డీఏ నుంచి వీడిపోతున్నట్లు ప్రకటించారు. ఈ మార్పు చోటుచేసుకోవడానికి పూర్వం.. ఇవాళ ఉదయం తమిళనాడు సీఎం స్టాలిన్‌తో పన్నీరుసెల్వం భేటీ అయ్యారు. చెన్నైలోని థియోసోఫికల్ సొసైటీలో స్టాలిన్ మార్నింగ్ వాక్ చేస్తున్న సమయంలో ఆయన్ను పన్నీరుసెల్వం కలిశారు. ఇటీవల ప్రధాని మోదీ తమిళనాడులోని చోళపురం విజిట్ చేశారు. ఆ సమయంలో ఆయనతో భేటీకి ఓపీఎస్ అపాయింట్‌మెంట్ కోరారు. కానీ మోదీని కలిసేందుకు ఆయనకు అపాయింట్‌మెంట్ దొరకలేదు. ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాల్లో.. కేంద్ర ప్రభుత్వాన్ని పన్నీరుసెల్వం విమర్శించారు. సర్వశిక్షా అభియాన్ నిధుల విడుదలలో జాప్యం జరుగుతున్నట్లు ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి నుంచి ఓపీఎస్ వైదొలిగిన విషయాన్ని మాజీ మంత్రి పన్రుటి రామచంద్రన్ ధ్రువీకరించారు. 2026లో తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దాని కోసం త్వరలో ఓపీఎస్ రాష్ట్రవ్యాప్తంగా టూర్ చేయనున్నట్లు ఆయన తెలిపారు. విజయ్‌కు చెందిన తమిళ వెట్రి కజగం పార్టీతో పన్నీరుసెల్వం జత కట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

## వామ్మో.. ఇది విధ్వంసమే



**న్యూఢిల్లీ:** భారత వస్తువులపై 25 శాతం సుంకాన్ని విధిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని చాలా సీరియస్‌గా పరిగణించాల్సి ఉందని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ స్పష్టం చేశారు. అది అమెరికాతో ఉన్న భారత వాణిజ్య ఒప్పందాన్ని విధ్వంసం, విచ్ఛిన్నం చేసే అవకాశం ఉందన్నారు. 'ట్రంప్ 25 శాతం సుంకాలు విధింపు తీవ్రమైన విషయం. 25 శాతం భారత గూడ్స్‌పై విధిస్తూ తీసుకున్న నిర్ణయం మనల్ని ప్రమాదంలోకి నెట్టే అవకాశం ఉంది. రష్యా నుండి చమురు గ్యాస్ కొనుగోలు చేస్తున్నందుకు సుంకం విలువ మరింత పెరిగే అవకాశం ఉంది. అది 35 నుంచ 45 శాతం పెరగవచ్చు. 100 శాతం జరిమానా గురించి చర్చ జరుగుతోంది. ఇది అమెరికాతో భారత వాణిజ్యాన్ని నాశనం చేస్తుంది. అమెరికాతో వాణిజ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చల్లో అది తగ్గే అవకాశాన్ని కూడా కొట్టిపారేయలేం. అలా కాకపోతే మన ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఎందుకంటే అమెరికా అనేది మనకు చాలా పెద్ద మార్కెట్' అని శశిథరూర్ పేర్కొన్నారు. కాగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై అనూహ్యంగా భారీ టారిఫ్ బాంబు విసిరారు. భారత దిగుమతులపై ఏకంగా 25 శాతం సుంకాలు విధిస్తూ బుధవారం(జూలై 30) ఓ ప్రకటన విడుదల చేశారు. అంతేగాక వీటికి అదనంగా రష్యాతో వర్తకం చేస్తున్నందుకు భారత్‌పై ప్రత్యేకంగా జరిమానా కూడా విధించనున్నట్టు పేర్కొన్నారు. ఆ మొత్తం ఎంత న్నది పేర్కొనలేదు. ఈ నిర్ణయాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు. తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ట్రూత్ సోషల్'లో బుధవారం ఈ మేరకు ఆయన పలు పోస్టులు పెట్టారు. అమెరికాతో భారత వర్తక విధానాలు, నిబంధనలను అత్యంత దారుణమైనవిగా అభివర్ణించారు. 'భారత్ మా మిత్ర దేశమే. కానీ వర్తక, వాణిజ్య సంబంధాల విషయంలో ఆ దేశంతో అంతా సజావుగా లేదు. అమెరికాపై ప్రపంచంలోనే అత్యధిక టారిఫ్‌లు వసూలు చేస్తున్న దేశాల్లో భారత్ ఒకటి. అందుకే ఆ దేశంతో మేం భారీ స్థాయిలో వ్యాపారం చేయడం లేదు"అని రాసుకొచ్చారు. భారత్‌తో అమెరికాకు భారీ వర్తక లోటు ఉందని గుర్తు చేశారు. రష్యా నుంచి భారీగా చమురు, ఆయుధాలు కొనుగోలు చేస్తున్నందుకే అదనంగా జరిమానా విధిస్తున్నట్టు స్పష్టం చేశారు. "ఉక్రెయిన్‌లో జనహననం ఆగాలని ప్రపంచమంతా ఆకాంక్షిస్తోంది. ఇలాంటి సమయంలో అందుకు పాల్పడుతున్న రష్యాతో భారత్ భారీ వాణిజ్య సంబంధాలు నెరుపుతోంది' అంటూ అసహనం వ్యక్తం చేశారు.

## భారత ఆర్థిక వ్యవస్థ క్షీణించింది



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై 25శాతం సుంకాలు విధించడంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై మండిపడ్డారు. ట్రంప్ 30-32 సార్లు కాల్పుల విరమణపై ప్రకటన చేరశారని.. ఐదు భారతీయ జెట్ విమానాలు కూలిపోయాయని వ్యాఖ్యానించారన్నారు. ట్రంప్ తాజాగా సుంకాలు విధిస్తామని చెబుతున్నారని.. అయినా ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు సమాధానం చెప్పలేకపోతున్నారని ప్రశ్నించారు. దీని వెనుక అసలు కారణాలు ఏంటీ? ఆయనపై ఎవరి నియంత్రణ ఉంది? విదేశాంత మంత్రి ప్రసంగాలు చేస్తూ.. దేశ విదేశాంగ విధానం ఆకట్టుకుంటుందని చెబుతున్నారని విమర్శించారు. ఓ వైపు అమెరికా.. మరో వైపు చైనా వెంట పడుతోందని.. ప్రతినిధి బృందాలను పంపినా ఓ దేశం పాకిస్తాన్ వైఖరిని ఖండించలేదన్నారు. దేశాన్ని ఎలా పరిపాలిస్తున్నారంటూ నిలదీశారు. పూర్తిగా గందరగోళ పరిస్థితి ఉందని.. మోదీ తన ప్రసంగంలో చైనా, ట్రంప్ పేర్లను ప్రస్తావించలేదని.. పాకిస్తాన్ సైనిక అధిపతితో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భోజనం చేస్తున్నారని.. తాము గొప్ప విజయం సాధించామని ప్రధాని చెబుతున్నారంటూ విమర్శలు గుప్పించారు. భారత ఆర్థిక వ్యవస్థ క్షీణించిందని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు నిజమేనని రాహుల్ గాంధీ అన్నారు. ఈ విషయం ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ ఈ విషయం తెలుసునన్నారు. ఈ విషయంలో ట్రంప్ వాస్తవాలు చెప్పినందుకు సంతోషంగా ఉందన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ క్షీణిస్తుందని ప్రపంచమంతా తెలుసునని.. అదానీకి సహాయం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందన్నారు. మోదీ ఒకే వ్యక్తి పని చేస్తారని.. ఆ వ్యక్తి అదానీ మాత్రమేనన్నారు.

# కక్షతోనే తప్పుడు కేసులు

-మొదటిపేజీ తరువాయి



భయపడుతున్నారు?. ఇవాళ వేల మంది పోలీసులు.. లెక్కలేనంత మంది డీఐజీలు, డీఎస్పీలు ఉన్నారు. వీళ్లంతా నా సెక్యూరిటీ కోసం కాకుండా.. అభిమానులను ఆపడం కోసం ఉన్నారు. సూపర్‌సిక్స్ అంటూ ప్రజలను మోసం చేశారు. నాడు నేడు ఆగిపోయింది. ఇంగ్లీష్ మీడియం ఆగిపోయింది. అన్ని పథకాలు ఆపేశారు. వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. తన పాలన చూసి చంద్రబాబే భయపడుతున్నారు. ప్రజలకు సమాధానం చెప్పుకోలేకే రెడ్‌బుక్ రాజ్యాంగం. ప్రశ్నించేవారి గొంతులను నొక్కేస్తున్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యే అయిన ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడికి ప్రయత్నించారు. ప్రసన్న ఇంటిపైకి 80 మందిని పంపి దాడి చేయించారు. మారణాయుధాలతో ఇంట్లోకి ప్రవేశించి.. ఫర్నీచర్ ధ్వంసం చేశారు. ఆ దాడితో ప్రసన్న తల్లి వణికిపోయారు. ఆ సమయంలో ప్రసన్న ఇంట్లో లేరు కాబట్టి సరిపోయింది. లేకుంటే చంపి ఉండేవారేమో. ఇళ్లపై దాడులేంటి.. మనుషుల్ని చంపాలని చూడడమేంటి?. మనిషి నచ్చకపోతే చంపేస్తారా?.. ఇలాంటి దిగజారుడు రాజకీయాలు గతంలో చూడలేదు. మా పార్టీ మహిళా నేతలు రోజా, ఉప్పాడ హారిక, విడదల రజిని లాంటి వాళ్లను ఉద్దేశించి టీడీపీ నేతలు ఎంత దారుణంగా మాట్లాడారో అంతా చూశారు. రాష్ట్రంలో చంద్రబాబు విషబీజాలు నాటారు.. కాకాణి గోవర్ధన్‌పై 14 కేసులు పెట్టారు. కావలిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడి చేశారు. దానిని ప్రశ్నించినందుకే తప్పుడు సాక్ష్యాలు సృష్టించి కాకాణిపై కేసులు పెట్టారు. ఒక రాజకీయ నాయకుడు ప్రెస్ మీట్ పెడితే.. దానిని వాట్సాప్‌లో షేర్ చేస్తే కేసులు పెడతారా?. ఒక కేసు అయిపోగానే మరో కేసు పెట్టి వేధిస్తున్నారు. ఏ తప్పు చేశాడని కాకాణిపై కేసులు పెట్టారు?. శాడిజం చంద్రబాబు నరనరాన పేరుకుపోయిందనడానికి ఇదే నిదర్శనం అని జగన్ అన్నారు. టీడీపీ కార్యకర్త సాక్ష్యం చెబితే కాకాణిపై కేసు పెడతారా?. మాగుంట శ్రీనివాసులు ఫోర్జరీ కేసులో చొవ్వా చంద్రబాబు కోసం కాకాణిపై కేసు పెడతారా?. టీడీపీ నేతల దాడుల్లో గాయపడిన బాధితులను పరామర్శించినా కేసులు పెడతారా?. పోలీసుల పక్షపాత ధోరణిని ఎత్తి చూపించినా కేసులు పెడతారా?. ఇంతకన్నా అన్యాయమైన పరిస్థితులు ఉంటాయా?.. అని జగన్ ప్రశ్నించారు. లిక్కర్ మాఫియాకు డాన్ చంద్రబాబే. కూటమి ప్రభుత్వంలో ఇల్లీగల్ పర్మిట్ రూంలో మద్యం అమ్ముతున్నారు. ఎమ్మార్పీ కంటే అధిక రేట్లకు అమ్ముతున్నారు. మద్యం కమీషన్లు చంద్రబాబు, ఎమ్మెల్యేలే పంచుకుంటున్నారు. సిలికా, క్వార్ట్జ్‌ను విచ్చలవిడిగా దోచేస్తున్నారు. మైన్స్ కమీషన్లు చంద్రబాబు, లోకేష్‌కే చేరుతున్నాయి. పరిశ్రమలు నడుపుకోవాలన్నా.. ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. చంద్రబాబు పాలన ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి ఈ పరిస్థితులే ఉదాహరణలు. నందిగం సురేష్‌ను జైల్లో పెట్టారు. వల్లభనేని వంశీని చిత్రహింసలు పెట్టారు. కాలేజీ రోజుల నాటి గొడవ.. పెద్దిరెడ్డితో కోపంతోనే మిథున్‌రెడ్డిపై చంద్రబాబు లిక్కర్ కేసు పెట్టారు. తన సొంత నియోజకవర్గంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాడనే కోపంతోనే చంద్రబాబు కేసు పెట్టించాడు. కొడాలి నాని, పేర్ని నాని.. పేర్ని నాని భార్యను, అనిల్ కుమార్ యాదవ్‌ను వేధిస్తున్నారు. ఇలా ఎంతో మంది(పేర్లు చదివి వినిపించారు) అన్యాయాలను ప్రశ్నిస్తున్నవాళ్ల మీద తప్పుడు కేసులు పెట్టారు అని జగన్ అన్నారు. చంద్రబాబూ.. మీరు ఏదైతే విత్తుతారో అదే రేపు పండుతుంది. ఎల్లకాలం మీ ప్రభుత్వం ఉండదు. కళ్లు మూసి తెరిచేలోపే మూడేళ్లు గడుస్తుంది. అప్పుడు మా ప్రభుత్వమే వచ్చింది. అప్పుడు కచ్చితంగా చంద్రబాబుకి, చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తిన అధికారులకు లెక్క జమ తీసి చట్టం ముందు నిలబెడుతాం. తప్పు చేసిన ప్రతీ ఒక్కరికి శిక్ష తప్పదు. ఇప్పటికైనా అది గుర్తించండి.. అని జగన్ మరోసారి హెచ్చరించారు.

## నందనవనంలా.. సుందర నగరంలా..

-మొదటిపేజీ తరువాయి



హరితనందనంగా అభివృద్ధి చేయాలి. అమరావతిని గ్రీన్, బ్లూ నగరంగా తీర్చిదిద్దడంతోపాటు ఏడాది పొడవునా వేర్వేరు జాతుల పుష్పాలు వికసించేలా మొక్కలు నాటాలి. ప్రజలు, పర్యాటకులు వాటి గురించి మాట్లాడుకునేలా ఉండాలి. బెంగళూరు, సింగపూర్ సహా వివిధ ప్రాంతాలను పరిశీలించండి. ఔషధ మొక్కలు, అంతరించిపోతున్న అరుదైన జాతుల మొక్కలు, వృక్షాలను సంరక్షిస్తున్న ప్రాంతంగా అమరావతి ఉండాలి. ఔషధ మొక్కలను పెంచేందుకు ప్రముఖ యెగాగురు బాబా రామ్‌దేవ్ సూచనలు తీసుకోవాలి. కడియం నర్సరీలనూ ప్రోత్సహించాలి. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు వివిధ ప్రాంతాల్లో ఉన్న దేశీయ వృక్ష జాతులను కూడా అమరావతిలో పెంచేందుకు చర్యలు చేపట్టాలి' అని చంద్రబాబు సూచించారు.

**సింగపూర్ బిడదారి తరహాలో చెట్లు**

'అమరావతిలో గృహ నిర్మాణం అత్యంత నాణ్యంగా, అందరికీ అందుబాటులో ఉండాలి. సింగపూర్‌లోని బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు తరహాలో గృహనిర్మాణ ప్రాజెక్టుల వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చెట్లు, పార్కులను ఏర్పాటు చేయాలి. 250 ఎకరాల ప్రాంతంలో 10 వేలమంది నివసించేలా సింగపూర్‌లో బిడదారి ఎస్టేట్‌ను నిర్మించారు. రాజధానిలో నిర్మించే పార్కుల్లో వివిధ దేశాల పుష్ప జాతుల మొక్కలను పెంచాలి. వాటికి ఆయా దేశాల పేర్లు పెట్టాలి. అమరావతిలో కొండవీటి వాగు, పాలవాగు సహా కాలువలు అత్యంత సుందరంగా కనిపించేలా ప్రణాళికలు రూపొందించాలి. కృష్ణాతీరం ఇరువైపులా ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు చేపట్టాలి. రహదారులకు ఇరువైపులా సైక్లింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేయాలి. కృష్ణా నదిలో ప్రకాశం బ్యారేజీకి ఎగువన ఉన్న ఆరు దీవుల్ని కూడా సుందరంగా తీర్చిదిద్ది రివర్ ఫ్రంట్లుగా అభివృద్ధి పరచడంతోపాటు పర్యావరణానికి ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలి. నగరం మధ్యలో ఉండవల్లి కొండ ప్రాంతం ఎక్కడి నుంచి చూసినా అందమైన వనంలా కనిపించేలా మొక్కలు నాటాలి' అని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

# రేపే అన్నదాత సుఖీభవ జమ



రైతులకు హామీ ఇచ్చినట్టుగానే 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు చేసి చూపిస్తూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నామని.. చేసిన మంచిని ప్రజలకు చెప్పాలని కలెక్టర్లకు సీఎం చంద్రబాబు సూచించారు. "అన్నదాత సుఖీభవ అందుకునే రైతుల సెల్‌ఫోన్లకు ఒక రోజు ముందే 'మనమిత్ర' ద్వారా సందేశాలు వెళ్లాలి. రైతులు తమ ఖాతాలను యాక్టివేట్ చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలి" అని తెలిపారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని సీఎం నిర్దేశించారు. ఇప్పటి వరకు రైతులకు ప్రభుత్వం అందించిన సాయం, ఇతర వివరాలతో కరపత్రం రూపొందించి, క్షేత్రస్థాయిలో పంచాలని కలెక్టర్లకు సూచించారు.

-మొదటిపేజీ తరువాయి

'అన్నదాత సుఖీభవ' అమలు సన్నద్ధతపై రాష్ట్ర సచివాలయంలో ఆర్థిక, రెవెన్యూ, వ్యవసాయ, జలవనరుశాఖల ఉన్నతాధికారులతో సీఎం గురువారం సమీక్ష నిర్వహించారు. జిల్లాల కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు అధికారులకు పలు సూచనలు, కొన్ని ఆదేశాలు జారీచేశారు. 'రాష్ట్రంలో అర్హులైన ప్రతి రైతుకూ అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి అందాలని, రైతులకు చేయూతనివ్వడం భారం కాదు.. బాధ్యత అని గుర్తెరగాలి. రైతులకు నిధులే కాదు.. నీళ్లు ఇస్తున్నాం. ఈనెల 2న అన్నదాత సుఖీభవ పథకం అమలు కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలి. గ్రామ సచివాలయాలు, పంచాయతీలు, మండల, నియోజకవర్గ కేంద్రాల స్థాయిలో ఈ కార్యక్రమం నిర్వహించాలి. ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏడాదికి రూ.20 వేలు అందిస్తామన్న కూటమి హామీని 'అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్'తో నెరవేర్చినట్లయింది.

ఏడాదికి కేంద్రం ఇచ్చే రూ.6 వేల సాయంతో కలిపి, రాష్ట్రప్రభుత్వం మరో రూ.14 వేలు ఇవ్వనుంది. మొదటి, రెండో విడతల్లో రూ.ఐదేసి వేలు చొప్పున, మూడో విడత రూ.4వేలు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం అందించనుంది. తొలివిడతలో కేంద్రం రూ.2వేలు చొప్పున రూ.831.51కోట్లు విడుదల చేయనుంది. దీంతో ఆగస్టు 2న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఒక్కో రైతుకు రూ.7వేలు జమ చేస్తాయి. మరోవైపు 'అన్నదాత సుఖీభవ'కు సంబంధించి 59,750 గ్రీవెన్సులు నమోదు కాగా... 58,464 దరఖాస్తులను పరిష్కరించాం. ఈ పథకంపై సందేహాల నివృత్తి కోసం 155251 టోల్‌ఫ్రీ నంబరును అందుబాటులో ఉంచాం' అని చంద్రబాబు చెప్పారు.

**చేసి చూపిస్తున్నాం..**

**కలెక్టర్లు బాధ్యతగా వ్యవహరించాలి**

భారత్‌పై అమెరికా 25శాతం సుంకాలు విధించిన నేపథ్యంలో వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల్ని దృష్టిలో పెట్టుకుని ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. 'ఎరువుల విషయంలో కలెక్టర్లు బాధ్యతగా వ్యవహరించాలి. ఎక్కడా కొరత రానీయొద్దు. శ్రీశైలం ప్రాజెక్ట్‌కు ఎగువ నుంచి వరద కొనసాగుతోంది. గండికోట, బ్రహ్మంసాగర్, సోమశిల, కండలేరు ప్రాజెక్టులను వంద శాతం నీటితో నింపాలి. బొప్పాయి ధర తగ్గుదలపై సమీక్ష చేసి రైతులకు న్యాయం చేయాలి' అని ఆదేశించారు. సమీక్షలో సీఎస్ విజయానంద్, స్పెషల్ సీఎసలు రాజశేఖర్, జయలక్ష్మి, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి పీయూషకుమార్, వ్యవసాయశాఖ డైరెక్టర్ డిల్లీరావు, సీఎంవో అధికారులు పాల్గొన్నారు..

## సింగపూర్ పర్యటనతో 45వేల కోట్ల పెట్టుబడులు

-మొదటిపేజీ తరువాయి

అతిపెద్ద స్టీల్‌ప్లాంట్, డేటా సెంటర్‌లు ఏపీలో ఏర్పాటు కాబోతున్నట్లు వెల్లడించారు. "2019–24 మధ్య ఏపీ బ్రాండ్‌ను జగన్ నాశనం చేశారు. అమరావతిని సంయుక్తంగా అభివృద్ధి చేద్దామని సింగపూర్ కోరింది. ఆ దేశ ప్రభుత్వం చెప్పే మాటలు వినకుండా గత ప్రభుత్వం ఒప్పందాలను రద్దు చేసింది. పారదర్శకతలో సింగపూర్ అగ్రస్థానంలో ఉంటుంది. అలాంటి దేశంపై అవినీతి ముద్ర వేశారు. అమర్‌రాజా, లులు సహా పలు కంపెనీలను జగన్ తరిమేశారు. కానీ, కర్ణాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై, ఏపీకి చంద్రబాబు ఉన్నారు. ఐటీ పటంలో విశాఖను పెట్టాలని నిర్ణయించుకున్నాం.

**హెరిటేజ్‌కు కూడా ఇవ్వలేదు.. టీసీఎస్‌కు ఇచ్చాం**

ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా టీసీఎస్‌కు ఎకరా రూ.99పైసలకే భూమి కేటాయించాం. దీనిపై వైకాపా నేతలు కోర్టుకెళ్లారు. తక్కువ ధరకు భూముల్ని మేం హెరిటేజ్‌కు కూడా ఇవ్వలేదు.. టీసీఎస్‌కు ఇచ్చాం. ఉద్యోగాలు వస్తాయని రూ.99పైసలకే భూములు ఇస్తున్నాం. అందులో తప్పేంటి?వైకాపా తెచ్చిన పెట్టుబడులకంటే మా ప్రభుత్వం 14 నెలల్లో తెచ్చిన పెట్టుబడులే ఎక్కువ.

**పెట్టుబడులు రాకుండా ఈ–మెయిల్ పంపించారు**

ఏపీకి పెట్టుబడులు రాకుండా సింగపూర్ అధికారులకు మురళీ కృష్ణ అనే వ్యక్తి ఈ–మెయిల్ పంపించారు. రేపోమాపో ఏపీలో ప్రభుత్వం మారిపోతుందని అందులో పేర్కొన్నారు. మురళీకృష్ణకు వైకాపా నేతలతో సంబంధాలున్నాయి. పెట్టుబడుల కోసం తమిళనాడులో డీఎంకే, ఏఐడీఎంకే కలిసికట్టుగా పనిచేస్తాయి. ఏపీలో మాత్రం పెట్టుబడులు రాకుండా కంపెనీలకు వైకాపా లేఖ రాస్తుంది. ఇలా లేఖలు పంపితే పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకొస్తారు?ఇలా చేస్తే నష్టపోయేది తెలుగువారే"అని మంత్రి లోకేశ్ అన్నారు.

## మద్యం స్కామ్‌లో స్వాధీనం చేసుకున్న సొమ్ముపై కోర్టు కీలక నిర్ణయం




**విజయవాడ :** మద్యం కుంభకోణం కేసులో నగదు సీజ్ వ్యవహారంపై ఏసీబీ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సీజ్ చేసిన ఈ నగదు మొత్తాన్ని బ్యాంక్‌లో డిపాజిట్ చేయాలని సిట్‌ను ఏసీబీ కోర్టు గురువారం ఆదేశించింది. విజయవాడ ఎస్‌బీఐ మాచవరం శాఖలో ఈ నగదునంతా డిపాజిట్ చేయాలని జారీ చేసిన ఆదేశాల్లో కోర్టు స్పష్టం చేసింది. బుధవారం హైదరాబాద్ శంషాబాద్‌లోని కాచారంలో రూ. 11 కోట్ల నగదును సీజ్ చేసినట్లు కోర్టులో సిట్ అధికారులు మెమో దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఏసీబీ కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఏసీబీ కోర్టు ఆదేశాలతో మరికొద్దిసేపట్లో సిట్ కార్యాలయం నుంచి రూ. 11 కోట్ల నగదును తరలించి మాచవరం ఎస్‌బీఐ బ్రాంచ్‌లో సిట్ అధికారులు డిపాజిట్ చేయనున్నారు. మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే పలువురిని సిట్ అధికారులు విచారించారు. ఆ క్రమంలో వరుణ్‌ను విచారించారు. అతడు చెప్పిన ఆధారాలతో బుధవారం హైదరాబాద్‌లోని శంషాబాద్ కాచారంలో ఒక ఇంట్లో రూ.11 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆ నగదును ఏపీలోని సిట్ కార్యాలయానికి తరలించారు. అందుకు సంబంధించిన నివేదికను ఏసీబీ కోర్టుకు సిట్ అధికారులు ఈ రోజు సమర్పించారు. ఈ నేపథ్యంలో కోర్టు పైవిధంగా ఆదేశించింది. మరోవైపు మద్యం కుంభకోణంలో ప్రమేయమున్న రాజ్ కసిరెడ్డి, గోవిందప్ప బాలాజీతోపాటు మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌తోపాటు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డిని ఇప్పటికే అరెస్ట్ చేశారు. సిట్ అధికారులు వారిని విచారించారు. వాటి ఆధారంగా పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో బునేటి చాణక్య, వరుణ్, వినయ్ తదితరులు ఉన్నారు. ఇంకోవైపు.. ఎన్నికల ఫలితాల్లో కూటమి గెలవడంతో.. ఈ కేసుతో ప్రమేయమన్న పలువురు విదేశాలకు వెళ్లిపోయారు. వారిని సైతం వెనక్కి తీసుకు వచ్చేందుకు సిట్ అధికారులు చర్యలు చేపట్టారు. అదీకాక.. రూ. 3500 కోట్ల మేర మద్యం కుంభకోణం జరిగినట్లు ఈ దర్యాప్తులో తెలింది. అందులో రూ. 11 కోట్లను నిన్న సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

## జగన్ పరిపాలన చేయలేదు.. అవినీతి ముఠాను నడిపారు: మాణికం ఠాగూర్

**అమరావతి:** ఏపీ మాజీ సీఎం, వైకాపా అధినేత జగన్ ఓ అవినీతి శాస్త్రవేత్త అని ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మాణికం ఠాగూర్ వ్యాఖ్యానించారు. మద్యం ముడుపుల కేసులో రూ.11 కోట్లు దొరకటంపై ఆయన స్పందించారు. "తొలి విడతలో రూ.11 కోట్ల మద్యం ముడుపులు పట్టుబడ్డాయి. జగన్ చేసిన దోపిడీ నగదు ప్రస్తుతం పోలీసుల కస్టడీలో ఉంది. మొత్తం రూ. 3,500 కోట్ల స్కామ్ జరిగింది. మద్యం ముడుపులతోనే సినిమాలు, ఆస్పత్రులు నిర్మించారు. ఆ డబ్బుతోనే షెల్ కంపెనీలు ఏర్పాటు చేశారు. ఈ కుంభకోణంలో మనీలాండరింగ్ జరిగింది. జగన్ పరిపాలన చేయలేదు.. అవినీతి ముఠాను నడిపారు. "అని విమర్శలు గుప్పించారు.

## మోదీ నాయకత్వంలో ఆర్థిక వృద్ధి బలోపేతం

**ఎన్డీయేకు, ప్రధానికి జనసేన పూర్తి మద్దతిస్తుంది: పవన్**



**అమరావతి**

భారత ఆర్థిక వ్యవస్థ గత 11 ఏళ్లుగా మరింత బలోపేతమైందని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ప్రపంచంలోనే 4వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందిందని చెప్పారు. ఈ మేరకు గురువారం ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఎంఎసఎంఈ, ఫార్మా, ఐటీతో పాటు వ్యవసాయ రంగాల్లో దేశం మంచి ప్రగతి సాధించిందన్నారు. ప్రపంచదేశాలకు భారత్ పోటీగా నిలిచిందని చెప్పారు. అంతర్జాతీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా దేశ ప్రజలు, వ్యాపారాలు, రైతులతో పాటు జాతీయ ప్రయోజనాలు కాపాడటానికి ఎన్డీయే ప్రభుత్వం స్థిరంగా వ్యవహరించిందన్నారు. ఇండో–యూఎస్ వాణిజ్య చర్యల సందర్భంలో కూడా దేశ ఆర్థిక ప్రాధాన్యతలను కాపాడటంలో కేంద్ర ప్రభుత్వం దృఢంగా నిలిచిందన్నారు. దేశ సుదీర్ఘ ప్రయోజనాల కోసం ఇలాంటి కీలకమైన సమయంలో, ప్రతి పౌరుడు ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతుగా నిలవడం చాలా ముఖ్యమన్నారు. దురదృష్టవశాత్తు కొంత మంది ప్రతిపక్ష నాయకులు భారత ఆర్థిక వ్యవస్థపై నిర్లక్ష్యపూరిత వ్యాఖ్యలు చేశారని, ఇవి దేశ ఖ్యాతిని దెబ్బతీసే విధంగా, అమెరికా ప్రయోజనాలకు ఉపయోగపడేలా ఉన్నాయన్నారు. భారతదేశ గౌరవాన్ని ఫణంగా పెట్టి, రాజకీయలాభం కోసం ఇటువంటి ప్రకటనలు చేయడం బాధ్యతారహితమన్నారు. ఇది నూతన భారతం అని, ఇకపై తలవంచుకునే దేశం కాదని, దేశ ప్రయోజనాలే ముఖ్యమని చెప్పారు. దేశ ఆర్థిక పురోగతిలో భాగంగా ఎన్డీయే ప్రభుత్వం ప్రపంచ వాణిజ్య భాగస్వామ్యాలను పెంచుకోవడంతో పాటు ఒక దేశంపై అతిగా ఆధారపడటాన్ని తగ్గించిందన్నారు. దేశం ఆర్థిక బలోపేతం కావడానికి, సార్వభౌమత్వాన్ని కాపాడటంలో ఎన్డీయే ప్రభుత్వానికి, ప్రధాని మోదీ నాయకత్వానికి జనసేన పార్టీ తరపున తాను పూర్తి మద్దతు అందిస్తున్నట్లు తెలిపారు.

# బ్యాంక్ అధికారులకు పలు సూచనలు చేసిన డిఎస్పి చెంచుబాబు





స్వర్ణ సాగరం (నాయుడుపేట )జులై 31.

తిరుపతి జిల్లా నాయుడుపేట పరిధిలో ఉన్న బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించిన డి ఎస్ పి చెంచుబాబు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుల పరిధిలో అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.హిందూపూర్ లో జరిగిన ఘటనను దృష్టిలో ఉంచుకుని బ్యాంకులలో అప్రమత్తంగా ఉండాలన్నారు.బ్యాంకులలో లాకర్లు, అలారం సిస్టం, సిబ్బంది కదలికలపై ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలన్నారు.అనుమానాస్పద వ్యక్తులను బ్యాంకులలో గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.అనంతరం పట్టణంలోని పలు బ్యాంకులను డి ఎస్ పి పరిశీలించారు.ఈ సమావేశంలో అర్బన్ సిఐ బాబి, రూరల్ సిఐ సంగమేశ్వరరావు, వివిధ బ్యాంకుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మేము రైళ్లు ఆలస్యానికి చింతిస్తున్న ప్రయాణికులు



స్వర్ణ సాగరం (నాయుడుపేట) జూలై 31.

తిరుపతి జిల్లా నాయుడుపేట మండలంలోని రైల్వేస్టేషన్లో 8:15 కు రావాల్సిన మేమో రైలు సమయానికి రాకపోవడానికి ప్రయాణికులు చింతిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రయాణికులు ఈరోజు నాయుడుపేట రైల్వే స్టేషన్ నందు మెమో రైలు సమయానికి నాయుడుపేటకు రాకపోవటం తో నిరసన తెల్పుతున్న ప్రయాణికులు,విద్యార్థులు, ఉద్యోగస్థులు మరియు న్యాయవాదులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రయాణికులు మాట్లాడుతూ... ఈ రైలుకి కోసం చాలామంది దూర ప్రాంతాలకి వెళ్లి చదువుకునే విద్యార్థులు అదేవిధంగా ఉద్యోగానికి వెళ్లే ఉద్యోగస్తులు మరియు ఇతర ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికులు ఎందరో ఈ యొక్క మేము రైలు కోసం వేచి ఉంటారు. కావున ఈ రైలు సమయానికి రాని ఎడల విద్యార్థులను కాలేజీలోకి ఉద్యోగులను ఉద్యోగానికి అనుమతించారని వాళ్ల ప్రయాణికులు మాట్లాడుతున్నారు. కావున వారు ఈ సందర్భంగా స్టేషన్ మాస్టర్లు కోరుకుంటున్నారు మేమో రైలును సమయానికి వచ్చేటట్లు ఏర్పాటు చేయమని ప్రయాణికులు అంటున్నారు.

## పేద కుటుంబాల అభివృద్ధికి సహాయపడాలి - మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా



స్వర్ణసాగారం (నాయుడుపేట) జూలై 31.

జీరో పోవర్టీ–పి4 కార్యక్రమంలో చేరి,పేద కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు సహాయపడాలని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా పిలుపునిచ్చారు.గురువారం మేనకూరు సెజ్ లోని పరిశ్రమల యజమానులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్‌ను సంపన్నం,ఆరోగ్యవంతం, ఆనందంగా మార్చుదాం! పి 4 కార్యక్రమం ద్వారా కుటుంబాన్ని దత్తత తీసుకోవడం,ఒక కుటుంబానికి దీర్ఘకాలిక మార్గదర్శకత్వం,ఆర్థిక సహాయం అందించి,వారిని స్వయం–సమృద్ధివైపు నడిపించడం,ఇందులో ఆర్థిక సహాయం కంటే ఎక్కువ ఉంటుందన్నారు.విద్య,ఉపాధి, మరియు ఆర్థిక స్థిరత్వంలో వారికి మార్గనిర్దేశం చేయడం ఉంటుందన్నారు.అవసరానికి నిధులు సమకూర్చడం,దీర్ఘకాలిక నిబద్ధత లేకుండా,వ్యక్తిగత, కుటుంబ లేదా గ్రామ స్థాయిలో ఒక నిర్దిష్ట అవసరాన్ని తీర్చడానికి ఒకేసారి ఆర్థిక సహాయం అందించడం.ఇందులో పిల్లల విద్య, చిన్న వ్యాపారానికి మద్దతు ఇవ్వడం, లేదా గ్రామంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం వంటివి ఉంటాయని వివరించారు. జరిగింది.ఈ కార్యక్రమంలో మేనకూరు సెజ్ కమీషనర్ డాక్టర్ కన్నలి తిరుపాల్,సెజ్ బిల్ కలెక్టర్ శ్రీనివాసులు,పలు కంపెనీల హెచ్ఆర్ లు పాల్గొన్నారు.

## చిన్నారి దొడ్డి గ్రామంలో పశు వైద్య ఆరోగ్య శిబిరం

### గాలి కుంట వ్యాధులు సోకకుండా ముందస్తు చర్యలు

శాంతిపురం స్వర్ణ సాగరం న్యూస్



శాంతిపురం మండలం చిన్నారి దొడ్డి పంచాయతీ చిన్నారి దొడ్డి గ్రామంలో మండల పశువైద్య అధికారి ఆమని , గోపాలమిత్ర చలపతి ఆధ్వర్యంలో పశు వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది, ముందుగా పాడి రైతులకు లంపి స్కిన్ వ్యాధుల సోకకుండా అవగాహన కార్యక్రమం నిర్వహించి ముందస్తు చర్యల భాగంగా లంపి స్కిన్ టీకాలు వేయడం జరిగింది అలాగే పశువులకు టికిల్ స్ప్రే చేసి దుడలకు డివామింగ్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పంచాయితీ అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు చలపతి, గ్రామస్తులు పాడి రైతులు పాల్గొన్నారు

## జగదేవి పేటకు సెంట్రల్ టీం




ఇందుకూరుపేట స్వర్ణ సాగరం జూలై 31

పథకాలు అన్ని సరైన లబ్ధిదారులకి అందుతున్నాయా లేదా అన్న విషయమై పరిశీలన కొరకు ఇందుకూరుపేట మండలం జగదేవ్పేట గ్రామం నందు గురువారం పరిశీలించడం జరిగింది ఇందులో ఉపాధి హామీ మరియు సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు మరియు హౌసింగ్ మరియు పిఆర్ డిపార్ట్మెంట్లు వాటి యొక్క లబ్ధిదారులు లను కలిసి రకరకాల ప్రశ్నలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇందులో సెంట్రల్ టీం తరఫున డాక్టర్ మణి కందన్ మరియు డాక్టర్ ప్రశాంత్ కుమార్ రావడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏఈపిఆర్ ఏపీఓ ఏపీఎం ఏఈ హౌసింగ్ పంచాయతీ కార్యదర్శి విఆర్ఓ సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది

## ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



స్వర్ణ సాగరం (నాయుడుపేట) జూలై 31.

ఆంక్షలు ఎన్ని పెట్టిన లెక్కచేయకుండా... జగనన్న పర్యటన విజయవంతం చేసి తమ అభిమానాన్ని చాటిన సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజానీకానికి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా....కిలివేటి సంజీవయ్య, మాజీ ఎమ్మెల్యే... మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటన పైన కూటమి ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు పెట్టినా ఎవ్వరికి భయం లేదని స్పష్టంగా అర్థమైంది అన్నారు. ఈరోజు పుల్లు కేంద్ర కార్యాలయం జైల్లో ఉన్న మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని మరియు ప్రసన్న కుమార్ రెడ్డిని పరామర్శించడానికి వచ్చిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని చూడడానికి వచ్చిన ప్రజలకి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఆంక్షలు ఎన్ని పెట్టిన లెక్కచేయకుండా... జగనన్న పర్యటన విజయవంతం చేసి తమ అభిమానాన్ని చాటిన సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజానీకానికి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పేరుపేరునా ధన్యవాదాలు.

# చట్టవిరుద్ధంగా ప్రకృతి వనరులను దోచుకుంటే కటకటాలే సీఐ ఎస్ జయచంద్ర

### చెరువులో అక్రమంగా మట్టి తవ్వుతున్న రెండు జేసీబీలు, ఒక ట్రాక్టర్ స్వాదీనపరుచుకున్న పోలీస్

రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 31

రేణిగుంట మండలంలోని వెదుళ్ళచెరువు గ్రామ సమీపంలో గల చెరువులో అక్రమంగా మట్టి తవ్వకం జరుగుతున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా, రేణిగుంట పోలీస్ స్టేషన్ సిబ్బంది అక్కడికి చేరుకొని తనిఖీలు




నిర్వహించారు. ఈ తనిఖీలలో అక్రమ మట్టి తవ్వకానికి ఉపయోగించిన రెండు జెసిబీలు మరియు ఒక ట్రాక్టర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన వాహనాలను తదుపరి చర్యల నిమిత్తం రేణిగుంట తహసీల్దార్ కి అప్పగించడమైనది. ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరిస్తూ, చట్టవిరుద్ధంగా ప్రకృతి వనరులను దోచుకునే వారికి వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకుంటామని రేణిగుంట పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్ జయచంద్ర తెలిపారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

## గురప్ప స్వామి ఆలయ మహా కుంభాభిషేకం మహోత్సవం



### కార్యక్రమంలో పాల్గోన్న మురళీమోహన్

ఐరాల , జులై 31 స్వర్ణ సాగరం

ఐరాల మండలం, వైయస్.గేటు సమీపంలో గల మోటకంపల్లె గ్రామస్తులతో నూతనంగా నిర్మించిన గురప్ప స్వామి వారి దేవస్థానం మహా కుంభాభిషేకం మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ హాజరయ్యారు. మోటకంపల్లె గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మురళీమోహన్ కి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు, అనంతరం ఆలయంలోని గురప్ప స్వామి వారిని దర్శించి ఆశీస్సులు అందుకున్నారు, ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజాది కార్యక్రమాల్లో ఆయన పాల్గోన్నారు, ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించి, స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, మోటకంపల్లె మధు, గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

## కూరపాటి సుధాకర్ చౌదరి నివాసంలో ఎమ్మెల్యేలు మురళీమోహన్, భాష్యం ప్రవీణ్ ఆత్మీయ పలకరింపు



### సుధాకర్ చౌదరి ఆతిధ్యాన్ని స్వీకరించిన ఎమ్మెల్యేలు

ఐరాల, జులై 31 స్వర్ణ సాగరం

ఐరాల మండలం నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు మామ గారైన కూరపాటి సుధాకర్ రావు నివాసంలో ఎమ్మెల్యేలు ఆత్మీయంగా పలకరించుకున్నారు. గురువారం ఉదయం తిరుపతిలోని కూరపాటి సుధాకర్ చౌదరి నివాసానికి పూతలపట్టు శాసనసభ్యుడు డాక్టర్ కలికిరి మురళీమోహన్ మరియు పెద్దకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చౌదరి హాజరై వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఆయన కుటుంబసభ్యులతో కలిసి ఎమ్మెల్యేలు అల్పాహారం తీసుకున్నారు. నేతలు సుదీర్ఘంగా పరస్పర అభిప్రాయాలు పంచుకున్నారు, నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యలు, తాత్కాలిక రాజకీయ పరిస్థితులు వంటి పలు అంశాలపై వారు చర్చించారు, ఎమ్మెల్యే మురళీమోహన్ తో పాటుగా తవణంపల్లె మండల అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాస్కర్ నాయుడు తదితరులు పాల్గోన్నారు.

## బ్రేక్స్ ఇండియా కంపెనీ సంప్ లో పడి కార్మికుడు కార్మికుడు దుర్మరణం



స్వర్ణ సాగరం(నాయుడుపేట) జూలై 31

నాయుడుపేట మండలం మేనకూరు సెజ్ లో ఉన్న బ్రేక్స్ఇండియా కంపెనీ సంప్ లో పడి ఓ కార్మికుడు దుర్మరణం పాలైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. గుంటూరుకు చెందిన శ్రీరామ్( 25) బ్రేక్స్ ఇండియా కంపెనీలో ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్నాడు.గురువారం కంపెనీలో పని చేసేందుకు వచ్చిన శ్రీరామ్ ప్రమాదవశాత్తు సంప్ లో పడిపోయాడు.సుమారు గంట తర్వాత తోటి కార్మికులు గమనించి అతనిని బయటకు తీసి నాయుడుపేట పట్టణం లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు సూచించడంతో మృతదేహాన్ని నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కాగా బ్రేక్స్ ఇండియా కంపెనీలో ప్రమాద భరితంగా ఉన్న సంప్ పై ఎలాంటి బండలు ఏర్పాటు చేయకపోవడం వల్లే విధులు నిర్వర్తించడం కోసం వచ్చిన కార్మికుడు శ్రీరామ్ ప్రమాదవశాత్తు సంప్ లో పడి మృతి చెందారని కార్మికులు అంటున్నారు.కాగా మేనకూరు సెజ్ లోని పలు పరిశ్రమల్లో ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు అనేకమంది కార్మికులు మృతి చెందుతున్నారు.పరిశ్రమల యాజమాన్యాలు భద్రతా చర్యలు చేపట్టకపోవడం వల్లే కార్మికుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# బడి ఈడు పిల్లలు బడిలో చేర్చాలి



స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ

మండల కేంద్రంలోని నీర్పాకోట వైసీ కాలనీలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గిరి ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారులు రవీంద్రనాథ్, మన సుబ్రహ్మణ్యం బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ప్రారంభించి 45 రోజులు గడుస్తున్న పాఠశాలకు రాని విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రుల తో కలిసి పిల్లలను పాఠశాలలకు పంపకపోతే కలిగే నష్టాలను విద్యార్థి తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాలకు రాని విద్యార్థులను పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఆధ్వర్యంలో చేర్పించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు విద్య పట్ల ఎన్నో సౌకర్యాలు చేస్తున్నాయని వాటిని అందరూ సద్వినియోగం చేసి మీ పిల్లలను గొప్ప ప్రయోజకులు చేయాలని ప్రభుత్వ ఉద్దేశమని వారి తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు మీర్జాన్ బి, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ హనుమాన్ వ్యాయామశాలలో చోరీ

స్వర్ణ సాగరం డోర్నకల్ జులై 31



డోర్నకల్ మండలం లోని హనుమాన్ వ్యాయామశాల(జిమ్) లో చోరీ జరిగింది. హనుమాన్ వ్యాయామశాల వెనకాల ఉన్న తలుపులు పగలగొట్టి జిమ్ముకు సంబంధించిన విలువైన వస్తువులను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారాని జిమ్ కోచ్ కొత్త రాంబాబు తెలిపారు. వ్యాయామశాలలో జరిగిన దొంగతనం పై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు

# కనిగిరి మున్సిపల్ చైర్మన్ ఎస్.కె అబ్దుల్ గఫార్, మహబూబ్ ముంతాజ్ దంపతులను సన్మానించిన గుడ్ హెల్ప్ సంస్థ మరియు మదర్ సేవ సమితి....



కనిగిరి స్వర్ణ సాగరం జూలై 31

కనిగిరి మండలం ఏరువారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన మహబూబ్ ముంతాజ్, చైర్మన్ అబ్దుల్ గఫార్ దంపతులను సన్మానించిన గుడ్ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు రమేష్ నవ కుమార్ మరియు మదర్ సేవా సమితి అధ్యక్షులు ఎస్ ఎన్ రసూల్ మదర్ సేవా సమితి సభ్యులు నాదెళ్ల నరసింహారావు మాజీ ఏఎంసీ డైరెక్టర్ బొట్టు శీను, మరియు పాతకోట రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగణ విద్యార్థి విద్యార్థులుకు వీల్ చైర్స్ పంపిణి





కనిగిరి స్వర్ణ సాగరం జూలై 31

కనిగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు' సమగ్ర శిక్ష అభియాన్' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి'భవిత 'విద్యా వనరుల కేంద్రమును 'కనిగిరి' డివిజన్ డిప్యూటీ విద్యాశాఖ అధికారి ఎం. శ్రీనివాస్ సందర్శించి మండలంలోని బడి ఈడు కలిగిన 'దివ్యాంగ విద్యార్థిని విద్యార్థులకు 'వీల్ చైర్స్' 'వినికిడి యంత్రాలు, 'బ్రెయిలీ కిడ్స్ 'రొలెటర్స్,చంక కర్రలు, మరియు దివ్యంగా విద్యార్థిని విద్యార్థులకు యు.డి.ఐ.డి.కార్డులు పంపిణీ చేయడం జరిగినది.ఈ యొక్క కార్యక్రమంలో కనిగిరి మండల విద్యాశాఖ అధికారి యు.వి నారాయణ రెడ్డి,సంజీవి, మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు పెద్ద ఇర్లపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎస్.కె .ఖాదర్బాషా మరియు' భవిత' కేంద్ర ఉపాధ్యాయులు.ఎంసైమన్.కే.గోపాలకృష్ణయ్య. విద్యార్థిని, విద్యార్థులు మరియు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.

# బీసీ గురుకులం ఆహారం వద్దు బయట ఆహారమే ముద్దు

**టిఫిన్,ఫాస్ట్ ఫుడ్స్,బేకరీలలో ఎక్కడ చూసిన బీసీ గురుకులం విద్యార్థులే**

**ప్రతిరోజూ ఎ.యస్ పురం నుండి టిఫిన్స్ తెచ్చుకుంటున్న బీసీ గురుకులం విద్యార్థులు**

**రాత్రి 10 గంటల సమయంలో కూడా విచ్చలవిడిగా బజారులలో బీసీ గురుకులం విద్యార్థులు**

**విద్యార్థులను పట్టించుకోని బీసీ గురుకులం ప్రిన్సిపాల్,హౌస్ మాస్టర్లు**

**గురుకులం ప్రిన్సిపాల్ పర్యవేక్షణ లోపం వలనే విచ్చలవిడిగా విద్యార్థులు**



కోట స్వర్ణసాగరం జులై 31

కోట మండలం కోటలోని బీసీ గురుకుల పాఠశాలలోని విద్యార్థులు ఉదయం,సాయంత్రం,రాత్రి వేళలలో కోట బజారు,శ్యామసుందరపురం, వివిధ బేకరీలలో ఆహార పదార్దాలు, ముఖ్యంగా టిఫిన్ లు కొనుగోలు చేసిగురుకులం ఆహారం వద్దు,బయట ఆహారమే ముద్దు అనే రీతిలో విద్యార్థులు వ్యవహారిస్తున్నారు. కొంతమంది విద్యార్థులను బయట ఎందుకు టిఫిన్లు కొనుగోలు చేస్తున్నారని అడగగా మా గురుకుల పాఠశాలలో ఆహారం అసలు బాగుండడం లేదని అందుకే బయట కొనుక్కొని తింటున్నామని విద్యార్థులు సమాధానం ఇచ్చారు. అస్సలు విద్యార్థులు గురుకులం నుండి బయటకి రావటానికి ఎవరు అనుమతులు ఇస్తున్నారు. ఎక్కడెక్కడో నుండి చదువుకోవటానికి గురుకులంకి వచ్చిన విద్యార్థులకు ఏమైనా ప్రమాదం జరిగితే ఎవ్వరు బాధ్యులని పలువురు అనుకుంటున్నారు. విద్యార్థులు విచ్చలవిడిగా బయట తిరుగుతున్న ప్రిన్సిపల్,హౌస్ మాస్టర్ లు ఏమి చేస్తున్నారని విద్యార్థులను బయట చుసిన జనాభా గుసగుసలాడుతున్నారు.కోట బీసీ గురుకులం ప్రిన్సిపాల్ పర్యవేక్షణ లోపం వల్లనే ఇలాంటివి జరుగుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

టీ నర్సాపురం స్వర్ణ సాగరం

టీ.నర్సాపురం మండలం గుడ్లపల్లి గ్రామానికి చెందిన కూటమి పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు బొంతు సత్యనారాయణ తల్లి బొంతు వీర వెంకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఇదే విధంగా కె.జగ్గవరం గ్రామానికి చెందిన యువకుడు కొమ్ము రవీంద్ర ఇటీవల అనుకోకుండా జరిగిన విద్యుత్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలు సంబంధిత కుటుంబాలలో తీవ్ర విషాదాన్ని మిగిలించాయి.పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు బాధిత కుటుంబాలను కలిసి వారి బాధను పంచుకున్నారు. ముందుగా గుడ్లపల్లి గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే బొంతు సత్యనారాయణ ఇంటికి వెళ్లి వారి తల్లి మరణవార్తపై విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, తమ కుటుంబానికి కావాల్సిన అన్ని విధాలా మద్దతుగా నిలబడతామని హామీ ఇచ్చారు. అనంతరం కె.జగ్గవరం గ్రామానికి చేరుకుని విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన కొమ్ము రవీంద్ర కుటుంబాన్ని పరామర్శించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..."ప్రతీ కుటుంబం మా కుటుంబంలా భావిస్తానని. మానవతా దృష్టితో నేను ప్రజల పక్కన నిలబడతానన్నారు. ఈ విషాద సమయంలో నేను, మా ప్రభుత్వం మీతోపాటు ఉంటాం. అవసరమైన అన్ని విధాల సహాయం అందేలా చూస్తాం. ఈ సంఘటనలు చాలా బాధాకరమైనవి. ఈ రకమైన దుర్ఘటనలు మరల జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులతో చర్చిస్తాను" అని చెప్పారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు అడపా నాగరాజు , టీడీపీ మండల అధ్యక్షులు నాయుడు రామకృష్ణ గౌడ్ , జయవరపు శ్రీరామ్ మూర్తి , పిన్నమనేని మధు , ఇతర కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శతో బాధిత కుటుంబాలకు కొంత ధైర్యం లభించింది. ప్రజలతో ఎప్పుడూ మమేకమై ఉండే ప్రజా నాయకుడిగా చిర్రి బాలరాజు మరోసారి చాటిచెప్పిన ఘటనగా ఈ పరామర్శ నిలిచింది.

# ఆడిట్ నిర్వహణ తో పారదర్శకత గ్రామ సమక్యాలు బహిర్గత ఆడిట్.




స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ.

మండలంలో 2024బి2025 ఆర్థిక సంవత్సరానికి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా ఎంపిక చేయబడిన వారి ఆర్ వి ఎస్%డ% సి ఓ సంస్థ ద్వారా వచ్చిన ఆడిటర్లు కార్తికేయ మరియ నారాయణ రెడ్డి లు మండల మహిళా సమాఖ్య మరియు మండలం లోని అన్ని గ్రామ సమాఖ్య లు బహిర్గత ఆడిట్ నిర్వహించడం జరిగింది, ఇందులో భాగంగా మండల మహిళా సమాఖ్య లో 2024బి2025 ఆర్థిక సంవత్సరంలో కమ్యూనిటీ ఇన్వెస్ట్ మెంట్ ఫండ్ ఒకకోటి 44 లక్షలు అప్పు నిల్వలు ఉండగా ఒక కోటి 13 లక్షల డిమాండ్ కి 100 శాతం రికవరీ రావడం జరిగింది, ఉన్నతి (ఎస్సీ/ఎస్ టి సబ్ ప్లాన్) లో 2 కోట్ల 97 లక్షలు అప్పు నిల్వలు ఉండగా డిమాండ్84 లక్షల 52 వేలుకు గాను 78 లక్షల 78వేలు వసూళ్ల తో 93 శాతం రికవరీ రావడం జరిగింది అలాగే స్త్రీ నిధి 22 కోట్ల 13 లక్షలు అప్పు నిల్వలు ఉండగా డిమాండ్ 5కోట్ల 47 లక్షల 69 వేలుకు గాను 5కోట్ల 46 లక్షల 64 వేలు రికవరీ తో 99.81శాతం చెల్లించడం జరిగింది. అదేవిధంగా మండలం లోని 41 గ్రామ సంఘాలు ఆడిట్ పూర్తి చేయడం జరిగింది. ఈ నివేదికలు వచ్చిన వెంటనే అన్ని గ్రామ సంఘాలు వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించి వసూళ్ల చెల్లింపులు, ఆదాయ వ్యయాలు లాభనష్టాలు తో పాటు సంఘం వారీగా పొదుపు లు మరియు అప్పులు వివరాలు తెలియజేయడం జరుగుతుంది. దీని ద్వారా అన్ని స్థాయి లలో పారదర్శకత పొంది తద్వారా మహిళా సంఘాలు మరింత అభివృద్ధికి ఋణాలు మంజూరు చేయడం జరుగుతుంది అని ఏపియం మునెయ్య తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ సి సి గెరటారెడ్డి, సి సి లు వెంకటరత్నం, వీరజిన్నప్ప, పయని, జీవ, అకౌంటెంట్ లు గిరిజ, శిరీష, ఎమ్మెస్ లీడర్లు శ్వేత, భారతి మరియు వివో ఏలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో గన్నవరం - నల్లజెర్ల మధ్య జాతీయ రహదారి-16పై రోడ్డు ప్రమాదాల నివారణకు కేంద్రం చర్యలు.



ఏలూరు స్వర్ణ సాగరం

ఏపీలోని గన్నవరం – నల్లజర్ల మధ్య జాతీయ రహదారి–16పై రోడ్డు ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందని పార్లమెంట్ వర్షాకాలం సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర రోడ్డు రవాణా మరియు హైవేల మంత్రి నితిన్ గడ్కరీ శుక్రవారం లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.గన్నవరం నుండి నల్లజర్ల వరకు జాతీయ రహదారి–16పై సగటున ప్రతి రోజు రోడ్డు ప్రమాదం జరుగుతున్న విషయం కేంద్ర ప్రభుత్వం దృష్టికి రాలేదని, రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల నుండి సమీకరించిన సమాచారం ఆధారంగా 'భారతదేశంలో రోడ్డు ప్రమాదాలు' అనే వార్షిక నివేదిక రూపొందిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. గత ఐదేళ్లలో గన్నవరం – నల్లజర్ల మార్గంలో మొత్తం 1614 ప్రమాదాలు, 254 మరణాలు సంభవించినట్లు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా నివేదికలో పేర్కొందని కేంద్ర మంత్రి వెల్లడించారు.గన్నవరం – నల్లజెర్ల మధ్య మార్గాన్ని కాంట్రాక్టర్లు, కన్సెషనర్లు ఒప్పంద నిబంధనల ప్రకారం ట్రాఫిక్‌కు అనువుగా నిర్వహిస్తున్నారని, కొన్ని చోట్ల భూముల సెటిల్‌మెంట్లు ఏర్పడినప్పుడు వెంటనే వాటిని సరి దిద్దే చర్యలు తీసుకుంటున్నారని కేంద్ర మంత్రి బదులిచ్చారు.ప్రమాదాలను నివారించడానికి సైన్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, భద్రతా వంటి అవగాహన కార్యక్రమాలు కార్యక్రమాలు చేపడుతున్నారని, జిల్లా పోలీసు శాఖ, పరిపాలనా అధికారులతో కలిసి రోడ్డు భద్రతపై పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ నిరంతరంగా సమర్థవంతమైన చర్యలు తీసుకుంటుందని కేంద్ర మంత్రి మంత్రి స్పష్టం చేశారు.

# బిఆర్ఎస్ పదేళ్ల పాలన.. వందేళ్ల విధ్వంసం!

- అక్రమ దందాలు చేసిందేవరో ప్రజలకు తెలుసు
- లైఫ్ ఇచ్చిందే కాంగ్రెస్ అది మరిచిపోతే ఎలా ?
- అవాకులు చవాకులు పేలితే ప్రజల గుణపాఠం తప్పదు
- జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్



స్వర్ణ సాగరం డోర్నకల్ జులై 31 :

రాష్ట్రంలో బిఆర్ఎస్ పదేళ్ల పాలన.. వందేళ్ల విధ్వంసాన్ని మిగిల్చిందని పట్టణ అధ్యక్షుడు సుమీర్ జైన్, విమ ర్శించారు. గురువారం పట్టణ కేంద్రంలో జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్ తో కలిసి మాట్లాడారు. నియో జకవర్గంలో అక్రమ ఇసుక, బెల్లం, దందాలు చేసిందేవరో ప్రజలకు తెలుసు అన్నారు. రాజకీయ లైఫ్ ఇచ్చిన కాంగ్రెస్ పైన అవాకులు చవాకులు పేలడం సరైంది కాదన్నారు. స్థానిక ఎమ్మెల్యే రామచ ంద్రనాయక్ ప్రజా సేవకుడుగా,వైద్యుడిగా సేవలందిస్తున్నారు. చదువుకుండో.. తప్పుడు సర్టిఫికెట్లు తెచ్చుకుండో అనడం మాజీ ఎమ్మెల్యే అవివేకానికి నిదర్శనం అన్నారు. పోలీస్ అధికారికి రాజ్యాంగం తెలవదనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.పట్టణ ఉపాధ్యక్షుడు ఎల్లావుల హరికృష్ణ,శీలం శ్రీనివాస్, మాదా శ్రీనివాస్,తాళ్లూరి హనుమ,మాజీ వైస్ చైర్మన్ కోటిలింగం,రెడ్డబోయిన శంకర్, సొడం మహేష్,ఏపూరి రమణయ్య,బుట్టి విజయ్,తర చంద్, గాజుల వేణుగోపాల్, వాజిత్,ఖాసీం,ఫరిద్, వీరబాయి, తదితరులున్నారు.

# రైళ్లలో సమర్ధవంతమైన సేవలతో పాటు భద్రత.

ఏలూరు స్వర్ణ సాగరం

భారతీయ రైల్వేలు సమర్థవంతమైన సేవలతోపాటు భద్రత, అభివృద్ధి, సామాజిక న్యాయాన్ని కాపాడే విధంగా వ్యవస్థను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తుందని, అందుబాటు ధరలతో ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడంలో ఈ ఛార్జీల హేతుబద్ధీకరణ మద్దతుగా నిలుస్తుందని కేంద్ర రైల్వేలు, ఐటీ, సమాచార ప్రసారం శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. భారతీయ రైల్వేలు టికెట్ ఛార్జీలు, రిజర్వేషన్ ఫీజులు, ప్లాట్‌ఫాం టిక్కెట్లు, పార్శిల్ రేట్లు తదితర సేవా ఛార్జీల హేతుబద్ధీకరణకు సంబంధించి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర రైల్వేలు, ఐటీ, సమాచార ప్రసారం శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.

ఐదేళ్ల విరామం అనంతరం 2025 జూలై 1 నుండి రైల్వేలు టికెట్ ఛార్జీలను తక్కువ స్థాయిలో హేతుబద్ధీకరించాయని,స్లీపర్, 3AC, 2AC, జనరల్ తరగతులలో సగటు ఛార్జీల పెరుగుదల కిలోమీటరుకు 0.5 పైసల నుండి 2 పైసల మధ్య మాత్రమే ఉందని, జనరల్ తరగతిలో 500 కి.మీ. వరకు ఎలాంటి ఛార్జీ పెరుగుదల లేదని కేంద్ర మంత్రి తెలిపారు. ఏసి రిజర్వ్ తరగతిలో కిలోమీటరుకు 2 పైసలు, మెయిల్ ఎక్స్‌ప్రెస్ నాన్–ఏసి



తరగతిలో కిలోమీటరుకు ఒక పైసా పెరిగిందని, భారతీయ రైల్వేలు 720 కోట్ల మంది ప్రయాణికులకు రవాణా సేవలు కల్పిస్తున్నాయని కేంద్ర మంత్రి బదులిచ్చారు.ప్రయాణ సేవలపై 2023%–%24లో ప్రభుత్వ సబ్సిడీ రూ. 60,466 కోట్లు (సగటున 45%)గా ఉందని, టికెట్ ధర రూ.100 విలువైన సేవకు మారుగా ప్రయాణికులు సగానికి తక్కువగా అంటే సుమారుగా రూ.55 మాత్రమే చెల్లిస్తున్నారని, దివ్యాంగులు, 11 వర్గాల రోగులు, 8 వర్గాల విద్యార్థులకు ప్రత్యేక రాయితీలు కొనసాగుతున్నాయని, రోజువారీ విద్యార్థులపై ప్రభావం నివారించేందుకు ఎం.ఎస్.టి, సబర్బన్ ఛార్జీలను పెంచలేదని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.2020 జనవరి 1 చివరిసారిగా ఛార్జీలు సవరించబడ్డాయని, ఏసి తరగతులకు కిలోమీటరుకు 4 పైసలు, మెయిల్ ఎక్స్‌ప్రెస్ నాన్–ఏసీకి 2 పైసలు, సాధారణ నాన్–సబర్బన్ తరగతికి ఒక పైసా చొప్పున ఛార్జీలు పెరిగాయని, సబర్బన్ టిక్కెట్లు, సీజన్ టిక్కెట్లపై ఎలాంటి పెరుగుదల లేదని కేంద్ర మంత్రి వెల్లడించారు.పెరిగిన ఆదాయాన్ని ప్రయాణీకులకు మెరుగైన సేవలు, సౌకర్యాలు, భద్రత, సమయపాలన అందించేందుకు వినియోగిస్తుందని, అమృత్ భారత్ స్టేషన్ పథకం ద్వారా స్టేషన్ల అభివృద్ధి, వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్ల ద్వారా సేవలు అందిస్తున్నామని, రైల్ మదద్, రైల్ యాప్, యుటిఎస్ మొబైల్ యాప్ లాంటి డిజిటల్ సదుపాయాల ద్వారా నేరుగా సేవలందిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు.

# మన గ్రోమోర్ మన వైయస్ గేటు లో







ఐరాల, జులై 31 స్వర్ణ సాగరం

ఐరాల మండలం మన గ్రోమోర్ మన వైయస్ గేటు లో నూతనంగా గురువారం ప్రారంభించారు. ఇక్కడ రైతు సోదరులకు కావలసిన కోరమండల్ వారి సేంద్రియ రసాయన ఎరువులు పురుగుల మందులు స్ప్రేయర్లు, మల్చింగ్ సీట్లు, డ్రోన్ సేవలు, మరియు డ్రిప్ ఎరువులు మరియు అన్ని రకాల పంటలకు కావలసిన మందులు లభించును, ఇతర కంపెనీలైన1. బేయర్, 2. సింజంట,3. క్రిస్టల్, 4. ధనుక,5. యు పి ఎల్, 6. స్వెల్, 7. బస్వప్, 8.ఇండోఫిల్, కంపెనీలకు సంబంధించిన మందులు సరసమైన ధరలకే అందుబాటులో ఉన్నాయి. కనుక రైతు సోదరులందరు ఈ సేవలను రైతు సోదరుల ందరూ సద్వినియోగంచ చేసుకోగలరని మనవి, మన గ్రోమోర్ సెంటర్ ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు అందుబాటులో ఉంటుంది. మన గ్రోమోర్ సెంటర్లో ఎరువులు పురుగుల మందులతో పాటు పంటలకు సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని పొందవచ్చును సెల్ నెంబర్ 18004252828, ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుధాకర్, సర్పంచ్ బంగారమ్మ, ఏ.డి. బాలకృషా ఒడ్డి,చంద్రశేఖర్ రెడ్డి , బుజ్జి రెడ్డి, కేసి విజయానంద రెడ్డి, అగ్రికల్చర్ ఏ.వో. వరలక్ష్మి, పాల్గొన్నారు అని వై .చం ద్రశేఖర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, సాయి రెడ్డి, తెలియజేశారు, కాంటాక్ట్ సెల్ నెంబర్: ఆర్ ఎస్ ఎం.9063148140 ,9063148141, ఎఫ్ ఎస్ ఏ.9063148142.




## శేష జీవితం మంచి ఆరోగ్యంతో ఆనందంగా గడపండి, మీ సేవలు చిరస్మరణీయం



: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు, స్వర్ణ సాగరం,జూలై 31

శేష జీవితం మంచి ఆరోగ్యంతో ఆనందంగా గడపాలని, మీ సేవలు చిరస్మరణీయమని ముఖ్య ప్రణాళిక శాఖలో 37 సంవత్సరాల సుదీర్ఘ కాలంపాటు విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందుతున్న బి.సాంబశివా రెడ్డి, సహాయ సంచాలకులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఘనంగా సన్మానించారు.గురువారం మధ్యాహ్నం డి ఆర్ డి ఎ సమావేశ మందిరం నందు సహాయ సంచాలకులు బి.సాంబశివారెడ్డి వారి సతీమణిని జిల్లా కలెక్టర్ శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ 37 సంవత్సరాల పాటు అంకితభావంతో అందించిన సేవలను జిల్లా కలెక్టర్ మరియు ముఖ్య ప్రణాళిక శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కుటుంబ జీవితాన్ని త్యాగం చేసి నిబద్ధత విధులు నిర్వహించడంలో, విధుల్లో చేరిన నాటి కాలంలో అప్పటి పరిస్థితులను తట్టుకొని కుటుంబానికి దూరంగా ఉంటూ విధులు నిర్వహించడం మామూలు విషయం కాదన్నారు. పదవి విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో గడుపుతూ ఆరోగ్యం పై దృష్టి సారించాలని తెలిపారు. మీ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో గడపాలని మీ కుటుంబ సభ్యులతో మీ యొక్క ఈ ప్రయాణం సుఖ సంతోషాలతో సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. పదవీ విరమణ తర్వాత కూడా మీరు ముఖ్య ప్రణాళిక శాఖలో సభ్యులేనని ఎలాంటి సమస్య వచ్చినా తమ సంప్రదించాలని సూచించారు. విధుల పట్ల ఎంతో నిబద్ధతతో పనిచేసేవారిని, ఆయన పనితీరు కింద స్థాయి ఉద్యోగులను మార్గదర్శకమని పేర్కొన్నారు. ముఖ్య ప్రణాళిక అధికారి మరియు ఇతర సిబ్బందితో ఉన్న అనుభవాలను జ్ఞాపకాలను పంచుకున్నారు. తన రిటైర్డ్ జీవితాన్ని ఆనందంగా ఆరోగ్యంగా గడపాలని వారు ఆకాంక్షించారు.

## ఇసుక తరలింపుకు ప్రభుత్వ ఉత్తర్వులు తప్పనిసరి..?



తాసిల్దార్ లోకనాథ్ పిళ్లై

శ్రీరంగరాజపురం: స్వర్ణ సాగరం: (జూలై 31)

ప్రభుత్వ పనులకైనా, రైతుల ప్రాధాన్యతకైనా సంబంధిత శాఖ నుంచి ఉత్తర్వులు పొందాలని తాసిల్దార్ లోకనాథ్ పిళ్ళై సూచించారు. గురువారం మండలంలోని క్షీరసముద్రం గ్రామానికి సమీపంలో ఉన్న లవస్థలి నదిలో ఇసుక తరలింపు జరుగుతుందని ఇచ్చిన సమాచారం మేరకు తాసిల్దార్ పరిశీలించారు. ఈ సందర్భంగా గురువారం వివిధ పత్రికల్లో ఇసుక అక్రమంగా జెసిబి ద్వారా తోడి రవాణా చేస్తుండటమే కాక, డంపింగ్ చేస్తున్నారని కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ సమాచారం మేరకు తాసిల్దార్ సంబంధిత ప్రదేశానికి వెళ్లి పోలీస్ సిబ్బందితో పరిశీలన చేశారు. అనంతరం ఇకపై ఇసుక మనుషులతో తోడుకుంటే ఎటువంటి ఆటంకం ఉండదని, యంత్రాల ద్వారా తోడితే చట్ట రీత్యా చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరికలు చేశారు. ప్రస్తుతం తోడిన ఇసుక రహదారులకు, ప్రభుత్వ పనులకు సంబంధించినవి అని తెలిపారు. ఏ పనులకైనా ఇక సంబంధిత సేకరించి ఉత్తర్వులు తప్పనిసరి అని కాంట్రాక్టర్లకు, ప్రజలకు సూచనలు ఇచ్చారు.

## మాజీ సీఎం జగన్ కలిసిన కామిరెడ్డి



పెళ్లకూరు స్వర్ణసాగరం జూలై 31.

మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గురువారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, డి సి సి బి మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూ రుకు విచ్చేసిన జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఆయన వెంట ఎంపీపీ శేఖర్ రెడ్డి, జడ్పిటిసి ప్రిస్కిల్లా, పలువురు నాయకులు ఉన్నారు.

## వైఎస్ జగన్ నెల్లూరు పర్యటనలో ప్రభుత్వ ఆంక్షలపై ఇంచార్జి దద్దాల మండిపాటు



కనిగిరి స్వర్ణ సాగరం జూలై 31

వైయస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల వద్దకు వెళ్తున్నాడంటే ప్రభుత్వం భయపడిపోతోందని,వైఎస్ జగన్ ఎక్కడ పర్యటనకు వస్తున్నారన్నా జనం రాకుండా అడ్డుకోవడం సిగ్గుచేటని, నెల్లూరు పర్యటన సమయంలో గ్రామాల చుట్టూ జేసీబీలతో గుంతలు తీయడం ,కంచెలు వేయడం, వేలాది మందికి నోటీసులు ఇవ్వడం ఏంటని,ఇలాంటి పరిస్థితి గతంలో ఎన్నడూ లేదని కూటమి ప్రభుత్వంపై కనిగిరి వైయస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్‌సీపీ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటలను అడ్డుకోవడం ఎవరి తరం కాదని దేశంలోనే అత్యంత ప్రజాదరణ ఉన్న అతి కొద్ది మంది నాయకుల్లో వైఎస్ జగన్ ఒకరని ఆయన కొనియాడారు. జనం నుంచి జగన్‌ను ఎవరూ వేరుచేయలేరని అరచేతిని అడ్డుపెట్టి సూర్యకిరణాలను ఎలా అయితే అడ్డగించలేరో ఇది కూడా అంతేనని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు రాబోయే రోజుల్లో తప్పకుండా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.వైసీపీని రాజకీయంగా లేకుండా చేయాలన్న కుట్రలతోనే అక్రమ అరెస్టులు చేస్తున్నారని, ఇప్పటికే ఎమ్మెల్యేలు, మంత్రులుగా పనిచేసిన వారిని అరెస్ట్ చేశారన్నారు.అక్రమ కేసులు, అరెస్టులకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నడూ భయపడరని తెలిపారు. నెల్లూరుకు వైఎస్ జగన్ వెళ్తున్న సమయంలో ప్రభుత్వం తీరును చూసి దేశమంతా విస్మయం చెందతోందని, వైఎస్ జగన్ పులివెందుల ఎమ్మెల్యే మాత్రమేమని 11 మంది ఎమ్మెల్యేలే ఉన్నారని వ్యంగ్యంగా మాట్లాడారు. మరి పులివెందుల ఎమ్మెల్యే బయటకు వస్తే ఎందుకంత భయపడుతున్నారని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఇచ్చిన హామీలు అమలు చేయలేక అవినీతిలో కూరుకుపోయి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని,పరిస్థితి ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో పరిపాలన కూడా చేసుకోలేని పరిస్థితికి ప్రజలే తెస్తారన్నారు.వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు అన్యాయం జరిగితే ప్రత్యేక యాప్ తీసుకొస్తున్నామని అందరి చిట్టా అందులో పెడతామని అన్నీ కౌంట్ అవుతాయని,అధికార పార్టీ నేతలు చేస్తున్న అన్యాయాలు మర్చిపోకుండా ఎప్పటికప్పుడు యాప్‌లో భద్రపరుస్తామని తెలిపారు.అధికార మార్పిడి జరిగాక ఎలాంటి శిక్షలు వేయాలో ప్రజాస్వామ్యబద్ధంగానే వేస్తామని ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలి: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు, స్వర్ణ సాగరం,జులై 31

అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుంచి గురువారం అన్నదాత సుఖీభవ, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు.చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లోని ఛాంబర్ నందు గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి, వ్యవసాయ శాఖ జెడి మురళి కృష్ణ, ఏవోలతో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభోత్సవం చేపట్టడం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయడం జరుగుతోందని, ఈ కార్యక్రమం నిర్వహణ కోసం సన్నద్ధం కావాలన్నారు. ఆగస్టు 2వ తేదీన ప్రకాశం జిల్లా దర్శిలో అన్నదాత సుఖీభవ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుప్రారంభించనున్నారన్నారు.జిల్లాలో అన్నదాత సుఖీభవ కింద 2,11,628 మంది రైతులు అర్హత కలిగి ఉండగా, అందులో ఇప్పటి వరకు 2,04,971 మంది రైతుల ఈకేవైసి పూర్తి చేయడం జరగగా, 6,644 మంది ఈకేవైసి రిజెక్ట్ కావడం జరగగా, 13 మంది ఈకేవైసి పెండింగ్ ఉందని, ఈకేవైసి ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అన్నదత సుఖీభవ- పిఎం కిసాన్ పథకం ద్వారా ప్రభుత్వం ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సహాయం ప్రకటించిందని, ఇందులో కేంద్రం ఇచ్చే 6 వేల సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో 14 వేల రూపాయలు ప్రభుత్వం




ఇవ్వనుందన్నారు. ఈ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000 నగదును 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుందని, మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000... కేంద్రం వాటా రూ.2,000 చొప్పున ఆగస్ట్ 2న విడుదల చేయడం జరుగుతుందన్నారు. అన్ని సచివాలయాల స్థాయిలో ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని రైతు సేవా కేంద్రాల్లో అన్నదత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతుల జాబితా ప్రదర్శించాలన్నారు. అన్నదాత సుఖీభవ పోర్టల్, “మన మిత్ర” వాట్సాప్ గవర్నెన్స్‌లోని “మీ స్థితిని తెలుసుకోండి” ఎంపిక ద్వారా రైతులు అర్హత మరియు అనర్హత కారణాలను తనిఖీ చేయవచ్చన్నారు. ఎన్పిసిఐ లింక్ ఇనాక్టివ్ ఉన్న వారు యాక్టివ్ చేసుకోవాలని, ఆధార్ ను బ్యాంకు అకౌంట్ కు జత చేసుకోవాలని, ఈ ప్రక్రియ పెండింగ్ పూర్తి చేసుకోవాలని రైతులకు సూచించారు.

# ఉపాధ్యాయ వృత్తిలో మహబూబ్ ముంతాజ్ ఆదర్శనీయం..







## పదవి విరమణ వేడుకల్లో... కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, వైసీపీ ఇంచార్జి దద్దాల....

కనిగిరి స్వర్ణ సాగరం జూలై 31

కనిగిరి మండలం ఏరువారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పని చేయుచున్న కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ గారి సతీమణి మహబూబ్ ముంతాజ్ ఉద్యోగ విరమణ మహోత్సవ వేడుకలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ముఖ్య నేతలు పాల్గొన్నారు. గురువారం కనిగిరి పట్నంలో యం. బి .ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పదవి విరమణ మహోత్సవ వేడుకలో కదిరి బాబురావు మాట్లాడుతూ ఉద్యోగ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తీసుకువచ్చిన ప్రధానోపాధ్యాయురాలు మహబూబ్ ముంతాజ్ వృత్తి జీవితం పలువురికి ఆదర్శంగా నిలిచినట్లు మహబూబ్ ముంతాజ్ సేవలను కొనియాడారు.శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ప్రశాం తంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అబ్దుల్ గఫార్ , మహబూబ్ ముంతాజ్ దంపతులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో ప్రభుత్వ ప్రధానో పాధ్యాయులు ముఖ్య ప్రముఖులు రాజకీయ వేత్తలు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన యాప్ తో నూతన విద్యా విధానానికి నాంది - అతావుల్లా ఖాన్

## మోడరన్ స్కూల్ విద్యా విధానంలో నూతన మార్పుని చేర్చిన రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్

రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 31

ప్రస్తుత విద్యా విధానంలో పరిస్థితులకు అనుగుణంగా స్కూల్ యాజమాన్యాలు, వారి విధివిధానాల్లో రోజురోజుకు సాంకేతిక పరిజ్ఞానం తో పాఠశాలలను నడుస్తున్నాయి. ఇందులో భాగంగా రేణిగుంట రైన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వారు విద్యార్థుల కోసం సరికొత్త యాప్ ను రూపొందించారు. ఈ యాప్ ద్వారా ఇటు విద్యార్థులకు అటు తల్లిదండ్రులకు ఉపయోగకరంగా ఉంటుందంటూ రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్ కరస్పాండెంట్ అతావుల్లా ఖాన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అతావుల్లా ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానం రాబోయే రోజుల్లో చాలా ముఖ్యమని విద్యార్థుల భవిష్యత్తు కోసం ఈ యాపు ద్వారా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు విద్యార్థుల యొక్క స్థితిగతులను తెలుసుకోవడానికి ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందంటూ అన్నారు. మోడరన్ సిటీలో మోడరన్ స్కూల్లో అవలంబించే విధివిధానాలను సాంకేతికతను రెయిన్బో స్కూల్లోకి రావడం చాలా సంతోషకరమని తెలిపారు. ముఖ్యంగా యాప్ ద్వారా ఆన్లైన్ పరీక్షలు, తల్లిదండ్రుల అనుమతులు లేదా సలహాలు ఇచ్చేందుకు ఫీడ్ బ్యాక్ ఆప్షన్, హెూంవర్క్ చేయని విద్యార్థుల లేదా ఫీజు బాకీ ఉన్న విద్యార్థులు వివరాలు నోటిఫికేషన్ రూపంలో స్కూల్ యాజమాన్యం పంపిస్తున్నాం అని తెలిపారు. ఈ యాప్ను విద్యార్థుల తల్లిదండ్రుల యొక్క మొబైల్లో ఇన్స్టాల్ చేసి ఐడి అండ్ పాస్వర్డ్ లింక్ ద్వారా లాగిన్ అవ్వాలన్నారు. ఈ యాప్ వాడకంలో ఏదైనా సమస్యలు ఉంటే పాఠశాల యాజమాన్యాన్ని సంప్రదించవలసినదిగా క్రెస్పాండెంట్ ఖాన్ కోరారు.



Khan's RAINBOW e-Smart School





# 'సైయారా' సంచలనం.. 13 రోజుల్లో 'ఛావా' రికార్డు బద్దలు!

బాలీవుడ్‌తో పాటు ప్రస్తుతం ఇండియా అంతటా వినిపిస్తున్న పేరు సైయారా  చిన్న సినిమాగా విడుదలైన ఈ చిత్రం ఇండియాతో పాటు వరల్డ్ వైడ్‌గా సంచలనాలు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ చిత్రం రూ. 400 కోట్ల వసూళ్లను రాబట్టి విజయవంతంగా దూసుకెళుతుంది. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం మరో రికార్డును అందుకుంది. ఓవర్సీస్‌లో ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సొంతం చేసుకున్న బాలీవుడ్ సినిమాగా రికార్డు నెలకొల్పిన 'ఛావా' సినిమా రికార్డును బీట్ చేసింది సైయారా. ఛావా సినిమా వరల్డ్ వైడ్‌గా రూ.91 కోట్లు వసూళ్లను రాబట్టి.. ఈ ఏడాది టాప్‌లో ఉండగా.. కేవలం 13 రోజుల్లోనే ఈ రికార్డును అధిగమించి రూ.94 కోట్లతో దూసుకుపోతుంది సైయారా. ఈ చిత్రానికి మోహిత్ సూరి దర్శకత్వం వహించగా.. ఆహాన్ పాండే, అనిత్ పడ్డా హీరో హీరోయిన్‌లుగా నటించారు.



# మీ అందరి ప్రేమ వల్లే ఈ విజయం

## కింగ్‌డమ్ సక్సెస్ మీట్‌లో విజయ్ దేవరకొండ

కింగ్‌డమ్ మూవీ నేడు థియేటర్స్ లో విడుదలై మంచి టాక్ సొంతం చేసుకుంది. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన కింగ్‌డమ్ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో విజయ్ దేవరకొండతో పాటు భాగ్యశ్రీ బోర్సే, సత్యదేవ్ మలయాళ నటుడు వెంకటేష్ నటించారు. శ్రీకర స్టూడియో సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు. జులై 31న గ్రాండ్ గా విడుదలైన ఈ సినిమాకు అన్ని ఏరియాల నుంచి పాజిటివ్ టాక్స్ వస్తున్నాయి. ఇప్పటికే సినిమా బ్లాక్ బస్టర్ టాక్ సొంతం చేసుకోవడంతో చిత్రయూనిట్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రేక్షకుల దగ్గర నుంచి సినీసెలబ్రెటీలు కూడా ఈ సినిమా పై ప్రశంసలు కురిపిస్తున్నారు. సినిమాకు బ్లాక్ బస్టర్ టాక్ రావడంతో చిత్రయూనిట్ సక్సెస్ మీట్ ను ఏర్పాటు చేశారు. విజయ్ దేవరకొండ నటిస్తున్న లేటెస్ట్ మూవీ కింగ్ డమ్. ఈ సినిమా  జులై 31 న ప్రేక్షకుల ముందుకు వచ్చింది.  ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులంతా ఎంతగానో ఎదురుచూసిన చిత్రం ఇది. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే, సత్యదేవ్, వెంకటేష్ ముఖ్య పాత్రలు పోషించారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. మొదటి షో నుంచి కింగ్ డమ్ పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. తాజాగా ఈ సినిమా బ్లాక్ బస్టర్ టాక్ సొంతం చేసుకుంది.



# అరె ఎప్పుడురా ! రచ్చ మూవీలో నటించిన ఈ పాప.. ఇప్పుడు హీరోయిన్

టాలీవుడ్‌లో బాల నటీనటులుగా ఫిల్మ్ జర్నీ ప్రారంభించి.. తర్వాత హీరోలుగా, హీరోయిన్లుగా ఎదుగుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. తేజ సజ్జా, కావ్య కల్యాణ్ రామ్ వంటి వాళ్లు ఈ మార్పుకు బెస్ట్ ఎగ్జాంపుల్స్. ఇప్పుడు అదే లిస్ట్‌లోకి చేరింది మరో పేరు విశికా కోటా. విశికా 2012లో వచ్చిన రామ్ చరణ్ నటించిన 'రచ్చ' సినిమాలో బాల నటిగా నటించింది. ఈ సినిమాలో తాను చేసిన క్యారెక్టర్ ఎవరిదో తెలుసా? తమన్నా చిన్ననాటి పాత్ర! ఆ పాత్రలో అందర్నీ ఆకట్టుకున్న విశికా, ఇప్పుడు ఫుల్ లెంగ్త్ హీరోయిన్‌గా టాలీవుడ్‌లో అడుగులు వేస్తోంది. ఇప్పటికే 'ఏందిరా ఈ పంచాయితీ', 'సగిలేటి కథ' వంటి సినిమాల్లో హీరోయిన్‌గా నటించిన విశికా, మరోవైపు కీలక పాత్రలతో కూడా తెరపై కనిపిస్తోంది. చిన్నతనంలో సినిమాల్లో నటించిన అనుభవం ఆమెకు ఇప్పుడు ఓ బలంగా మారింది. సన్ని డియోల్ నటించిన జాట్ అనే హిందీ సినిమాలోనూ మంచి పాత్ర పోషించింది. ఓదెల 2లోనూ విశికా కనిపించింది. ఓ ఇంటర్వ్యూలో విశికా మాట్లాడుతూ.."రచ్చ సినిమా టైమ్‌కి నేను చరణ్‌ను గానీ, తమన్నాను గానీ కలవలేను. వాళ్లు నా సీన్స్ షూట్ చేసే సమయంలో సెట్లో లేరు. అందుకే ఇప్పుడు వాళ్లు నన్ను చూస్తే.. గుర్తుపట్టే ఛాన్స్ కూడా ఉండదు" అని చెప్పారు. 1998 జూలై 19న హైదరాబాద్‌లో జన్మించిన విశికా, చదువు పూర్తి చేసిన తర్వాత నటన పట్ల ఆసక్తి పెరిగి ఫుల్‌టైమ్‌గా సినిమాల్లోకి వచ్చిందట. కేవలం గ్లామర్ పాత్రలకే కాకుండా, నటనకు స్కోప్ ఉన్న రోల్స్‌కి మొదటి ప్రాధాన్యం ఇస్తోంది. అయితే స్క్రీన్‌పై ఎంత బాగా కనిపించినా%ొ% సోషల్ మీడియా మీద మాత్రం మరింత స్టైలిష్‌గా, హాట్‌గా కనిపిస్తోంది ఈ బ్యూటీ. తరచూ గ్లామర్ ఫొటోషూట్లు పోస్ట్ చేస్తూ ఫ్యాన్ ఫాలోయింగ్‌ను పెంచుకుంటోంది. ఈ తెలుగు అమ్మాయికి టాలెంట్ ఉన్నదని, మంచి అవకాశాలు రావాలని నెటిజన్లు కామెంట్స్‌తో సపోర్ట్ చేస్తున్నారు.




# మయసభ ట్రైలర్.. స్నేహితులు, రాజకీయ ప్రత్యర్థులుగా మారితే..

ప్రేక్షకులకు విభిన్నమైన కంటెంట్‌ను అందించడంలో ముందున్న ఓటీటీ ప్లాట్‌ఫామ్ సోనీ లివ్. ఇప్పుడు రాజకీయ థ్రిల్లర్ వెబ్‌సిరీస్ 'మయ సభ' ను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తోంది. "రైజ్ ఆఫ్ ది టైటాన్స్" అనేది ఈ సిరీస్ ట్యాగ్ లైన్. సీనియర్ దర్శకుడు దేవా కట్టా దర్శకత్వంలో రూపొందిన ఈ సిరీస్ ఆగస్టు 7 నుంచి సోనీ లివ్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఈ వెబ్ సిరీస్‌కి నిర్మాతలుగా విజయ్ కృష్ణ లింగమనేని, శ్రీహర్ష వ్యవహరించగా, హిట్ మ్యాన్ – ప్రూడోస్ ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై తెరకెక్కింది. ముఖ్య పాత్రల్లో ఆది పినిశెట్టి, చైతన్య రావు, దివ్య దత్తా, సాయికుమార్, శత్రు, శ్రీకాంత్ అయ్యంగార్, తన్య రామచంద్రన్, రవీంద్ర విజయ్ తదితరులు నటించారు. ఈ కథకు ప్రేరణగా ఏపీ రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన నేతలు చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి మధ్య ఉన్న స్నేహం, అనంతరం వారిద్దరి మధ్య ఏర్పడిన రాజకీయ విరోధతను తీసుకున్నట్టు దేవా కట్టా తెలిపారు. అయితే ఇది పూర్తిగా కల్పితమైన కథేనని, కొన్ని సంఘటనలు మాత్రం కాల్పనికంగా మలిచామని ఆయన స్పష్టం చేశారు. ఒకే లక్ష్యంతో రాజకీయాల్లోకి ప్రవేశించిన ఇద్దరు స్నేహితులు, తర్వాత దారి మార్చుకొని విడిపోయిన సందర్భాలను బలంగా చూపించనున్నట్టు చెప్పారు.తాజాగా విడుదలైన ట్రైలర్ పలు సంచలనాత్మక డైలాగ్‌లతో సోషల్ మీడియాలో దుమారం రేపుతోంది. ఇద్దరు స్నేహితులు రాజకీయ ప్రత్యర్థులుగా ఎలా మారారన్న పాయింట్‌తో ఈ వెబ్ సిరీస్‌ని రూపొందించారు. ట్రైలర్‌లోని సన్నివేశాలు, డైలాగ్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. జీవితంలో ఏదో సాధించాలి, ప్రజలకు అండగా నిలబడాలనే లక్ష్యంతో రాజకీయాల్లో అడుగు పెట్టిన ఇద్దరు స్నేహితుల ప్రయాణం ఎలా సాగింది? కలిసి తిరిగిన వారు రాజకీయ గమనంలో ప్రత్యర్థులుగా మారడానికి కారణాలు ఏంటి? ఇద్దరి గొప్ప స్నేహితుల మధ్య ఉండే స్నేహం, మానసిక సంఘర్షణ.. పొలిటికల్ జర్నీలో వారు ఎదుర్కొన్న పరిస్థితులను భావోద్వేగంగా మయసభ వెబ్ సిరీస్‌లో ఆవిష్కరించనున్నట్టు తెలుస్తుంది.



# బాణామతి బ్యాక్‌డ్రాప్‌లో 'చేతబడి' సినిమా

శ్రీ శారద రమణా క్రియేషన్స్ బ్యానర్‌పై  నంద కిషోర్ నిర్మిస్తున్న సినిమా 'చేతబడి'. కొత్త దర్శకుడు సూర్యాస్ ఈ మూవీని నిజజీవిత సంఘటనల ఆధారంగా తెరకెక్కించారు. తాజాగా లుక్ రిలీజ్ చేయడంతో పాటు చిత్ర విశేషాలని దర్శకుడు మీడియాతో పంచుకున్నాడు. చేతబడి.. 16వ శతాబ్దంలో మన దేశంలో పుట్టింది. రెండు దేశాలు కొట్టుకోవాలన్న రెండు దేశాలు కలవాలన్నా.. ఒక బలగం ఉండాలి. కానీ ఒక చెడు శక్తితో మనిషిని కలవకుండా అతన్ని చంపే విద్యే చేతబడి. అది ఎంత భయంకరంగా ఉంటుందో ఇప్పటికే చాలా సినిమాల్లో చూపించారు. ఇందులో చాలా విభిన్నంగా చూపిస్తున్నాం. మన శరీరంలో ప్రతిదానికి ఓ ప్రాణం ఉంటుంది. జుట్టుకు కూడా ఒక ప్రాణం ఉంటుంది. ఆ వెంట్రుకల ఆధారంగానే  ఈ సినిమా ఆధారపడి ఉంటుందని సూర్యాస్ తెలిపాడు. 1953 గిరిడ అనే గ్రామంలో యదార్థ సంఘటన ఆధారంగా చేసుకుని ఈ కథని సిద్ధం చేశారు. సీలేరు అనే గ్రామంలో 200 సంవత్సరాల క్రితం  వెదురు బొంగులు చాలా దట్టంగా ఉంటాయి. వర్షం పడినా అవి నెలలోకి దిగవు. అలాంటి మట్టిలో బతికున్న నల్లకోడిని పెట్టి అమావాస్య రోజు బాణామతి చేస్తే ఎలా ఉంటుంది అనేది ఇందులో చూపించబోతున్నామని దర్శకుడు సూర్యాస్ చెప్పుకొచ్చాడు.